తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్
నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com
for e-paper scan now
ములుగు | సంపుటి : 02 | సంచిక : 277 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 19 జనవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5
Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



## అప్పుడే లక్షల సంఖ్యలో
# వనం బాట పట్టిన జనం

SAMMAKKA SARALAMMA JATHARA MEDARAM

ఆదివారం ఒక్క రోజే 2లక్షల మంది దర్శించుకున్నట్లు సమాచారం

మేడారం జతర ఏర్పాట్లలో మునిగిన అధికార యంత్రాంగం

ఈ సారి కోటి 50లక్షల భక్తులు సదర్శించనున్నట్లు అధికారుల అంచనా

తెలంగాణ బ్యూరో, జనవరి 18 (తీన్మార్ న్యూస్): మేడారం జాతరకు ఇంకాస్త సమయం ఉన్నప్పటికీ అప్పుడే లక్షల సంఖ్యలో వనం బాట పట్టారు జనం. సమ్మక్క, సారక్కల దర్శనం కోసం మేడారంకు రోజు రోజుకు రద్దీ పెరుగుతోంది. ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర అయిన ఈ మహా యాతరకు ముందస్తుగానే జనం క్యూ కడుతున్నారు. ఫిబ్రవరిలో జరగనున్న ఈ జాతరకు ఇప్పటి నుండే మొక్కులు చెల్లించుకొనుటకు ఆసక్తి

మిగతా 2 లో

## హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్స్

పెరుగుతున్న రద్దీ దృష్ట్యా కఠిన నిబంధనలు



2 లో..

## ప్రమాదంలో మరణించిన కండక్టర్ కుటుంబానికి అండగా టీఎస్ఆర్టీసీ


కుటుంబానికి రూ.40 లక్షల చెక్కును అందజేసిన టీఎస్ఆర్టీసీ ఎండీ



2 లో..

## వాటర్ ట్యాంక్‌ను ఎక్కి దళిత బంధు లబ్ధిదారులు ఆందోళన

పథకాన్ని కొనసాగిస్తూ నిధులను విడుదల చేయాలని డిమాండ్
న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం : ఆందోళనదారులు



2 లో..





మంత్రి దనసరి అనసూయ (సీతక్క)కు
## ఘన సన్మానం

పూర్ణ కుంభంతో సీతక్కకు స్వాగతం పలికిన వేద పండితులు

.. వివరాలు 2లో

మహిళల ఉచిత ప్రయాణాన్ని సవాలు చేస్తూ
## హైకోర్టులో వ్యాజ్యం దాఖలు

మహిళలకు మాత్రమే ఉచిత ప్రయాణం కల్పించడం పురుషుల పట్ల వివక్షతే

ఉచిత ప్రయాణం జీవో 47 సస్పెండ్ చేయాలంటూ న్యాయస్థానాన్ని కోరిన పిటిషనర్

తెలంగాణ బ్యూరో, జనవరి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఎన్నికల వేళ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రకటించింది. అధికారంలోకి వస్తే అమలు చేస్తామని హామీ ఇచ్చింది. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9 నుంచి అమలు చేస్తోంది. ఈ పథకానికి మహిళల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. ఆటో డ్రైవర్ల నుంచి వ్యతిరేకత కనిపిస్తోంది. ఈ పథకం పైన కొన్ని సమస్యలు వెలుగులోకి


మిగతా 2 లో



## తెలంగాణ ఆర్టీసీ ఆధ్వర్యంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

కాంట్రాక్ట్ విధానంలో భర్తీ చేయనున్నట్లు సమాచారం

2 లో..





ఆదానీతో రేవంత్ రెడ్డి ఒప్పందంపై
## కేటీఆర్ విమర్శలు

ఎన్నికలకు ముందు తిట్లు, తర్వాత అలయ్ బలయ్ విడ్డూరం : కేటీఆర్

.. వివరాలు 2లో

## హెల్త్ కేర్ రంగంలో పెట్టుబడులతో ముందుకు వచ్చిన యూకే కంపెని



2

తెలంగాణలో రూ.231.5 కోట్లతో దివైజెస్ తయారీ కేంద్రానికి నిర్ణయం

హెల్త్ కేర్ రంగంలో మరో ముందడుగు వేయనున్న తెలంగాణ

## నాపై, కుటుంబ సభ్యులపై ప్రైవేట్ పిర్యాదుతో కేసులు నమోదు

అక్రమ కేసులు బనాయిస్తున్నారని గండ్ర ఆవేదన వ్యక్తం



2లో..

కాంగ్రెస్ కక్ష పూరిత రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపణలు

పోలీసులు నిబంధనలకు లోబడి పనిచేయాలి

ఎమ్మెల్యేలు ఏది చెబితే అది చేయడం సబబు కాదు : గండ్ర

# అప్పుడే లక్షల సంఖ్యలో వనం బాట పట్టిన జనం

**మొదటి పేజీ తరువాయి**

కనపరుస్తున్నారు జనం. ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు మేడారం జాతర జరుగుతుంది. అంటే ఇంకా నెలకు పైగా సమయం ఉంది. సెలవులు రాగానే భక్తులు మేడారం బాట పడుతున్నారు. ఫిబ్రవరి 21 నుండి 24వ తేదీ వరకు మహాజాతర తేదీలను ఖరారు చేసిన విషయం తెలిసిందే.. కానీ భక్తజనం మాత్రం ముందే మేడారంకు తరలి వస్తున్నారు. సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం ఒక్క రోజే సుమారు రెండు లక్షల మంది భక్తులు మేడారం సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్నట్లు సమాచారం. కేవలం వారం రోజుల వ్యవధిలో పది లక్షల మంది భక్తులు వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నట్లు అధికారులు అంచనాలు వేస్తున్నారు. బుధవారం కొంతమంది మంత్రులు కూడా వనదేవతలకు మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు ఎందుకు ముందే తొందర పడుతున్నారు. ఫిబ్రవరి 21వ తేదీ బుధవారం కన్నెపల్లి నుండి సారలమ్మను, కొండాయి నుండి గోవిందరాజును, పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు ప్రతిరూపాలను తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్టిస్తారు. ఫిబ్రవరి 22వ తేదీన అసలు ఘట్టం మొదలవుతుంది. చిలుకలగుట్ట నుండి కుంకుమభరణి రూపంలో సమ్మక్క దేవతను గద్దెలపైకి తీసుకువచ్చి ప్రతిష్టిస్తారు. సమ్మక్కను తీసుకువచ్చే సమయంలో జిల్లా ఎస్పీ గాలిలోకి పది రౌండ్లు కాల్పులు జరుపుతారు. అనంతరం జిల్లా కలెక్టర్, మంత్రులు, ప్రభుత్వ అధికార యంత్రాంగం అధికారికంగా సమ్మక్క పూజారులకు స్వాగతం పలుకుతారు. ఫిబ్రవరి 22వ తేదీన సమ్మక్కను తీసుకు వచ్చి గద్దెలపై ప్రతిష్టించిన తర్వాత మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. ఫిబ్రవరి 23 శుక్రవారం సమ్మక్క సారక్క దేవతలు ఇద్దరు గద్దెలపై కొలువై ఉంటారు. ఆ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఇతర రాష్ట్రాలకు చెందిన మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, సాధారణ భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఇక ఫిబ్రవరి 24వ తేదీ శనివారం సాయంత్రం సమ్మక్క సారక్క దేవతల వన ప్రవేశం కార్యక్రమం ఉంటుంది. వనప్రవేశం కార్యక్రమంతో జాతర ముగుస్తుంది. కానీ భక్తులు మాత్రం జాతరకు నెల రోజుల ముందే మేడారంకు ధార పడుతున్నారు. లక్షలాధిగా తరలి వచ్చి మొక్కులు చెల్లించుకొంటున్నారు. సంక్రాంతి సెలవులు మొదలైన 11 తేదీ నుండి 17వ తేదీ వరకు సుమారు పది లక్షల మంది భక్తులు తరలివచ్చి వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారని అధికారులు అంచనాలు వేస్తున్నారు. జాతర సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందనే కారణంతో భక్తులు ముందే వచ్చి సమ్మక్క %--% సారక్క దేవతలకు మొక్కులు తీర్చుకుంటున్నారు. జనవరి 17వ తేదీ బుధవారం ఒక్కరోజే సుమారు రెండున్నర లక్షల మంది భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క %--% సారక్క దేవతలకు ప్రీతికరమైన బెల్లం నెత్తిన ఎత్తుకొని తరలివచ్చి వన దేవతలకు మొక్కులు తీర్చుకున్నారు. సమ్మక్క సారక్క గద్దెల ప్రాంగణం మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయింది. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించేందుకు భక్తులు పోటెత్తారు. నూతనంగా నిర్మించిన స్నాన ఘట్టాల వద్ద ట్యాప్స్‌ను ప్రారంభించడంతో జంపన్నవాగు జలకాలాడి సమ్మక్క సారక్క దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. సామాన్య భక్తులతో పాటు వీఐపీలు, ప్రజాప్రతినిధుల తాకిడి కూడా విపరీతంగా పెరిగిపోయింది. తెలంగాణ, ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు తరలివచ్చి సమ్మక్క సారక్క దేవతలు దర్శించుకుంటున్నారు. అయితే ఈసారి జాతరకు ఒక కోటి 50 లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్న ప్రభుత్వం, అందుకు తగిన ఏర్పాటు చేస్తోంది. కానీ భక్తులు మాత్రం జాతరకు ముందే తరలివచ్చి సమ్మక్క సారక్క దేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. దేవతలకు ప్రీతికరమైన బెల్లం నైవేద్యంగా సమర్పిస్తున్నారు. సెలవు దినాల్లో భక్తుల తాకిడి విపరీతంగా కనిపిస్తుంది.

## హెల్త్ కేర్ రంగంలో పెట్టుబడులతో ముందుకు వచ్చిన యూకే కంపెని

తెలంగాణ బ్యూరో, జనవరి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో అభివృద్ధికి విదేశీ పెట్టుబడుల పరంపర కొనసాగుతోంది. యూకేకు చెందిన ప్రముఖ వైద్య పరికరాల తయారీ సంస్థ సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ గ్రూప్ హోల్డింగ్స్ హైదరాబాద్‌లో తమ మ్యానుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పేందుకు ముందుకొచ్చింది. ఇప్పటివరకు దేశంలో తయారు చేయని పలు సర్జికల్ పరికరాలను ఇక్కడ తయారు చేయాలని నిర్ణయించింది. రాబోయే రెండు మూడు ఏండ్లలో అందుకు అవసరమయ్యే రూ.231.5 కోట్ల పెట్టుబడులు పెడుతామని ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా విస్తరించే ప్రణాళికలో భాగంగా ఈ కంపెనీ భారతీయ మార్కెట్‌లోకి అడుగుపెడుతోంది. ఈ ఫెసిలిటీ ఏర్పాటుతో హెల్త్ కేర్ రంగంలో తెలంగాణ మరో ముందడుగు వేయనుంది. దావోస్‌లో పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో %హా×+ఎ% ఎండీ గౌరీ శ్రీధర, డైరెక్టర్ అమర్ చీడిపోతు సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. మ్యానుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పడానికి కావల్సిన అన్నీ రంగాల మౌళిక వసతులు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. దీంతో %హా×+ఎ% సంస్థ తెలంగాణలో భారీగా పెట్టబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఈ ప్రాజెక్టు మొదటి దశలో జనరల్ సర్జికల్ పరికరాలు, మైక్రో సర్జరీకి ఉపయోగించే అధునాతన పరికరాలను తయారు చేస్తారు. ఆర్థోపెడిక్, చర్మ, నేత్ర సంబంధిత సున్నితమైన సర్జరీలకు అవసరమయ్యే తయారు చేస్తుంది. రెండో దశలో రోబోటిక్ వైద్య పరికరాలను తయారీ చేసేలా యూనిట్ ను విస్తరిస్తారు. %హా×+ఎ% కంపెనీ యూకేలో నేషనల్ హెల్త్ సర్వీస్, అక్కడి మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ (ఆర్మీ) హాస్పిటల్లకు, ప్రైవేట్ హాస్పిటల్లకు తమ పరికరాలను సరఫరా చేస్తోంది.

## నాపై, కుటుంబ సభ్యులపై ప్రైవేట్ పిర్యాదుతో కేసులు నమోదు

తెలంగాణ బ్యూరో, జనవరి 18 (తీన్మార్ న్యూస్): పోలీసులు నిబంధనలకు లోబడి పని చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సూచించారు. తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఏది చెబితే అది చేయడం సబబు కాదన్నారు. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని హామీల అమలును కాలయాపన చేస్తున్నారు. సాక్షాత్తూ నాపై, కుటుంబ సభ్యులపై ఒక రౌడీ షీటర్‌తో ప్రైవేట్ ఫిర్యాదు ఇప్పించి కేసులు నమోదు చేయించారు. ఆలయం కడితే స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతో నోటీసులు ఇచ్చారు, హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నాం. భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఆర్ అండ్ బీ అతిథి గృహం, ఆలయం అన్నీ ఒకే సర్వే నంబర్‌లో ఉన్నాయి. గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన నాపై కూడా అక్రమ కేసులు బనాయిస్తున్నారు. అధికారం శాశ్వతం కాదు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదు. గుడిని అనుకునే ఆలయ అవసరాల కోసం కాంప్లెక్స్ కట్టాము, అది ఆలయం ఆస్తి తప్ప నా సొంత ఆస్తి కాదు ప్రభుత్వ భూమిలో గుడి కట్టాము, రామాలయం కట్టిన భక్త రామదాసుకే కష్టాలు తప్పలేదు. కేసు నమోదు చేస్తారు, జైలుకు పంపుతారేమో వెళ్తాను. కార్పొరేషన్ మాజీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ కక్ష పూరిత రాజకీయాలకు పాల్పడుతోంది. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని గండ్ర ఆరోపించారు.

## మంత్రి దనసరి అనసూయ (సీతక్క)కు ఘన సన్మానం











ములుగు, జనవరి 18 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా ములుగు గ్రామపంచాయతీ పాలకమండలి ఆధ్వర్యంలో గురువారం ములుగు గ్రామపంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కకు పాలక వర్గం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ హాజరు అయ్యారు. సన్మాన కార్యక్రమానికి హాజరైన మంత్రి దనుసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ కు వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గ్రామ పంచాయతీ పాలక వర్గం స్థానిక సర్పంచ్ నిర్మల హరినాథం ఆధ్వర్యంలో మంత్రి సీతక్కను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు ప్రాంతంలో ప్రతి కుటుంబంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు. ములుగు ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకువెళ్లే లక్ష్యంతో పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామ అభివృద్ధి కి కట్టుబడి ఉన్నానని అందరూ సహకరించాలని కోరారు. ములుగు జిల్లా కేంద్రం లో మోడల్ మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, శిధిలావస్థలో ఉన్న బస్టాండ్ ను అద్భుతరితిలో తీర్చి దిద్దుతాం అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుంచి అంచెలంచెలుగా ఎదిగిన నేతగా మంత్రి సీతక్క ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా ఉన్నారని అన్నారు. కిష్ట పరిస్థితుల్లో సైతం నేను ఉన్నానని ఎంతో మంది కి అండగా ఉన్నారని స్థానిక ఎమ్మెల్యే మంత్రి గా ఉండటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## ఆదానీతో రేవంత్ రెడ్డి ఒప్పందంపై కేటీఆర్ విమర్శలు

తెలంగాణ బ్యూరో, జనవరి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొంటున్న సంగతి తెలిసిందే. అక్కడ వివిధ కంపెనీల అధిపతులు, సీఈవోలు, ప్రతినిధులను కలుస్తూ తెలంగాణలోకి పెట్టుబడులను ఆకర్షిస్తున్నారు. అలా బుధవారం (జనవరి 17) రేవంత్ రెడ్డి ఆదానీ గ్రూపు అధిపతి అయిన గౌతమ్ ఆదానీని కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో మొత్తం రూ.12,400 కోట్ల పెట్టుబడులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అదానీ గ్రూప్ అవగాహన ఒప్పందాలు చేసుకుంది. దీనిపై తాజాగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. ఆదానీతో రేవంత్ రెడ్డి ఒప్పందం చేసుకోవడంపై కేటీఆర్ విమర్శలు చేశారు. ఎన్నికలకు ముందు ఆదానీని విపరీతంగా తిట్టిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు ఆయనతోనే అలయ్ బలయ్ అవుతున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదానీకి దేశ సంపదను దోచి పెడుతున్నారని రేవంత్ విమర్శలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇవాళ దావోస్ సాక్షిగా అదానీతో అలయ్ బలయ్ చేసుకున్నారని అన్నారు. తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ పార్టీ మహబూబ్నగర్ లోక్సభ నియోజకవర్గ సన్నాహక సమావేశం జరిగింది. సభకు మాజీ మంత్రులు నిరంజన్రెడ్డి, వీ శ్రీనివాస్ గౌడ్, లక్ష్మా రెడ్డి, కడియం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలను ప్రజలకు వివరించాలని కేటీఆర్ సూచించారు. ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారని, కాంగ్రెస్ 420 హామీలను ప్రజల ఎప్పుడూ గుర్తు చేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఎన్నికలకు ముందు రూ.2 లక్షల రుణమాఫీ ఒకే విడతలో చేస్తామని రేవంత్రెడ్డి అన్నారని ఇప్పుడు రుణమాఫీ దశలవారీగా చేస్తామని వ్యవసాయ మంత్రి అంటున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో అదానీ గ్రీన్ ఎనర్జీ 1350 మెగావాట్ల సామర్థ్యంతో రెండు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టను ఏర్పాటు చేస్తుంది. దీనికి రూ.5 వేల కోట్లు పెట్టుబడి పెడుతుంది. చందన్ వల్లిలో అదానీ కొనెక్స్ డేటా సెంటర్లను ఏర్పాటు చేయనుంది. 100 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు రూ.5 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఆదానీ గ్రూపునకు చెందిన అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ రాష్ట్రంలో రూ.1400 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. ఏడాదికి 6 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు చేయనుంది. అదానీ ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ పార్క్ లో కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, క్షిపణి అభివృద్ధి, తయారీ కేంద్రాలకు అదానీ ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ రూ.1,000 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ ప్రాజెక్టులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సహాయ సహకారాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదానీకి హామీ ఇచ్చారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం పెట్టుబడిదారులకు స్నేహపూర్వక వాతావరణం కల్పించిందని అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ ఆనంద్ అన్నారు.

## హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్స్

హైదరాబాద్, జనవరి 18 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్స్ అమలు చేస్తున్నారు. పెరుగుతున్న రద్దీ దృష్ట్యా కఠిన నిబంధనలు తీసుకొస్తున్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మాల్స్, థియేటర్స్, వ్యాపార భవనాల వద్ద రోడ్ పై పార్క్ చేస్తున్న వాహనాలకు నోటీసులు ఇస్తామని మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ, డీవీ శ్రీనివాస్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి పాదచారులు ఫుట్ పాత్, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను వినియోగించుకోవాలని సూచించారు. ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం వేసుకోవాలని సూచించారు. రాంగ్ రూట్ లో వాహనం నడిపి యాక్సిడెంట్ చేస్తే 304 పార్ట్2 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫుట్ పాత్ అక్రమిస్తున్న వ్యాపారుల మీద చర్యలు తీసుకుంటున్నామన్నారు. సైబరాబాద్ పరిధిలో 55 పేలికన్ సిగ్నల్స్ ఉన్నాయని తెలిపారు. భారీ వాహనాలు డీసీఎం, వాటర్ ట్యాంకర్స్, ఆర్ఎంసీ, జేసీబీ,ట్రాక్టర్ వంటి వాహనాలకు ఉదయం 7:30గంటల నుంచి 11.30 వరకు, సాయంత్రం 4గంటల నుంచి 10గంటల 30 నిముషాల వరకు అనుమతి లేదని చెప్పారు డీసీపీ శ్రీనివాస్. కన్స్ట్రక్షన్ భవనాలు కూల్చివేసే వాహనాలకు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10:30 వరకు అనుమతి లేదన్నారు. నిషేధిత సమయాల్లో భారీ వాహనాలు రోడ్లపై తిరిగితే మోటార్ వాహనాల యాక్ట్ లో సెక్షన్ ల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రమాదంలో మరణించిన కండక్టర్ కుటుంబానికి అండగా టీఎస్ఆర్టీసీ

హైదరాబాద్, జనవరి 18 (తీన్మార్ న్యూస్): రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన కండక్టర్ కుటుంబానికి టీఎస్ ఆర్టీసీ అండగా నిలిచింది. హైదరాబాద్ బస్ భవన్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తాండూరు డిపో కండక్టర్ లక్ష్మణ్ కుటుంబానికి రూ.40 లక్షల విలువైన చెక్కును యూబీఐ అధికారులతో కలిసి గురువారం టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అందజేశారు. ఆపద సమయంలో యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ బాధిత కుటుంబాన్ని ఆదుకుంది. ఈ ఖాతా ద్వారా ఉచిత ప్రమాద బీమా సౌకర్యం ఉంది. ప్రమాదాలు జరిగిన సమయంలో సూపర్ సాలరీ సేవింగ్ అకౌంట్ కింద (ఉద్యోగి వేతనం ప్రకారం) కనీసం రూ.40 లక్షలు వరకు యూబీఐ అందజేస్తోంది. రూ.40 లక్షల ఆర్థిక సాయం అందించడంపై టీఎస్ఆర్టీసీ, యూబీఐకి కండక్టర్ లక్ష్మణ్ భార్య జ్యోతి, కుమారుడు అనిల్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాటర్ ట్యాంక్‌ను ఎక్కి దళిత బంధు లబ్ధిదారులు ఆందోళన

ములుగు, జనవరి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే పార్టీపై ప్రజల్లో రోజు రోజుకు అసంతృప్తి పెరుగుతున్న సందర్భాలు వెలుగులోకి వస్తున్నాయి. అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోనే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. తాజాగా గత ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తూ నిధులను విడుదలని జిల్లాలో లబ్ధిదారులు కోరుతున్నారు. తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్లో ఉన్న వాటర్ ట్యాంక్‌ను ఎక్కి దళిత బంధు లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు. మంత్రి సీతక్క, కలెక్టర్ రావాలని డిమాండ్ చేశారు. దళితులు ఆర్థికంగా ఎదిగే ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయాలని ఆలోచన చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం దళితులను ఉద్దేశించి ప్రవేశపెట్టిన పథకానికి ఉన్న అడ్డంకులన్నీ తొలగించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. దీంతో కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.

## తెలంగాణ ఆర్టీసీ ఆధ్వర్యంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్, జనవరి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆర్టీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ తార్నాకలో నర్సింగ్ కళాశాల నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇక్కడ పలు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది ఆర్టీసీ. ఇందులో వైస్ ప్రిన్సిపాల్, అసోసియేట్ ప్రొఫెసర్, ట్యూటర్ తో పాటు పలు పోస్టులు ఉన్నాయి. కాంట్రాక్ట్ విధానంలో వీటిని భర్తీ చేయనున్నారు. జనవరి 23వ తేదీన తార్నకలోని కాలేజీలో వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతోందని సంస్థ ఎండీ సజ్జనార్ ట్వీట్ చేశారు. పూర్తి వివరాలకు http://tsrtc.telangana.gov.in వెబ్ సైట్ ని సంప్రదించాలని సూచించారు.

## మహిళల ఉచిత ప్రయాణాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు

**మొదటి పేజీ తరువాయి**



వస్తున్నాయి. ఈ సమయంలోనే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పించడాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తూ ప్రభుత్వం గత నెల 8న జారీ చేసిన జీవో 47ను సస్పెండ్ చేయాలని పిటీషనరు న్యాయస్థానాన్ని కోరారు. 1950లో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన రోడ్డు రవాణా చట్టం ప్రకారం ఆర్టీసీ కార్పొరేషన్ ఏర్పాటైందని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని తెలిపారు. దీంతో పాటుగా కీలక అంశాలను ప్రస్తావించారు. మహిళలకు మాత్రమే ఉచిత ప్రయాణ వసతి కల్పించడం పురుషుల పట్ల వివక్ష చూపడమే అవుతుందని, ఇది రాజ్యాంగంలోని 15వ అధికరణానికి వ్యతిరేకమని వివరించారు. ఉచిత ప్రయాణ వసతితో మహిళలు అవసరం లేకున్నా ప్రయాణించే పరిస్థితులు ఏర్పడ్డాయని, దీని ఫలితంగా టికెట్లు కొనుగోలు చేసి వెళ్లే పురుష ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఆర్థిక పతనం దిశగా చైనా!

చైనాలో ఏం జరుగుతోంది? చాలా మందికి అర్థంగాని, గందరగోళ పరిచే ప్రశ్న. అక్కడి వ్యవస్థ, ఆర్థికరంగం గురించి గతంలో చెప్పిన, వర్తమానంలో చెబుతున్న జోస్యాల సంగతేమిటి? భారత ఉత్పాదక రంగ పిఎంఐ (పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్) 2023 డిసెంబర్‌లో పద్దెనిమిది నెలల కనిష్టానికి నవంబరులో ఉన్న 56 నుంచి 54.9 కి తగ్గిందన్నది వార్త. ఎందుకటా కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి బలహీనంగా పెరగడం వలన ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ సూచిక 50 అంతకు మించి ఉంటే ఉత్పాదక రంగం విస్తరిస్తున్నట్లు, తగ్గితే దిగజారుతున్నట్లు లెక్క. గడచిన 30 నెలలుగా 50కి పైగా నమోదు అవుతోంది. చైనాలో నవంబరులో ఉన్న 50.7 పిఎంఐ డిసెంబరులో 50.8కి పెరిగిందని కాయిక్సిన్ సర్వే వెల్లడించింది. చిత్రం ఏమిటంటే చైనా ప్రభుత్వం ప్రకటించిన వివరాల ప్రకారం గడచిన ఆరు నెలల్లో డిసెంబరులో ఫ్యాక్టరీ ఉత్పాదకత తగ్గింది. ప్రభుత్వం సర్వేకు ఎంచుకున్న బడా కంపెనీలకు, కాయిక్సిన్ ఎంచుకున్న చిన్న, మధ్య తరహా సంస్థలు కాస్త బాగా పని చేస్తున్నట్లు కొందరు అదీ ఇదీ రెండు సరైనవే అని చెప్పారు. చైనాలో జరుగుతున్న ఆర్థిక మార్పులు కొన్ని సమస్యలను ముందుకు తెచ్చిన మాట వాస్తవం. గతంలో శ్రామికశక్తి ఎక్కువగా ఉన్న పరిశ్రమలు, వ్యాపారాల స్థానంలో ఆధునిక ఉత్పాదక, సాంకేతిక మార్పులు ప్రవేశించాయి. ఈ కారణంగా ఉపాధి రంగం మీద కొన్ని ప్రతికూల ప్రభావాలు పడి సర్దుబాటు సమస్య తలెత్తింది. ఇది ప్రతి దేశంలోనూ జరిగిందే, జరుగుతున్నదే. ఒకనాడు మన దేశంలో సాధారణ డిగ్రీ చదువుకుంటే మెరుగైన ఉపాధి లభించేది.ఇప్పుడు అది కొరగానిదిగా మారింది. దాన్ని చేతపట్టుకొని ఉపాధి పొందలేకపోతున్నారు. అందుకే మన కేంద్ర ప్రభుత్వం నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) పథకాలను అమలు జరుపుతున్నది. అది ఎంత మేరకు పనికి వచ్చేది, దానిలో శిక్షణ లేకుండా సర్టిఫికెట్లు ఇస్తూ ఎంత అవినీతి జరిగేదీ, నైపుణ్య పాలు ఎంత అన్నది వేరే సంగతి. చైనాలో పరిశ్రమల్లో వస్తున్న మార్పులు శిక్షణ సమస్యలనే ముందుకు తెస్తున్నాయి. వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఉంది అంటే కొందరికి నమ్మకం కలగడం లేదు. చైనా ఏం చెప్పినా, ఏం చేసినా నమ్మనివారు ఎప్పుడూ ఉంటారు. మార్కెట్లో అనిశ్చితి కారణంగా జపాన్‌లో కూడా ఫ్యాక్టరీ కార్యకలాపాలు తగ్గాయి. పిఎంఐ అంతకు ముందు నెలలో ఉన్న 48.3 నుంచి డిసెంబరులో 47.9కి తగ్గింది. యాభై కంటే తక్కువగా ఉన్నప్పటికీ జపాన్ మాంద్యంలో ఉందని చెప్పరుగానీ అంతకంటే ఎక్కువ ఉన్న చైనాలో మాంద్యం ఉందని చిత్రిస్తారు. పిఎంఐలను బట్టే మాంద్యాల్లోకి పోయినట్లు లేదా బయటపడినట్లు పూర్తిగా చెప్పలేము. అది ఒక సూచిక మాత్రమే. చైనా, ఇతర దేశాల కంటే మన దేశ సంయుక్త పిఎంఐ ఎక్కువగా కనిపిస్తోంది. అదే వాస్తవమైతే వస్తు, సేవల ఎగుమతుల్లో అది ప్రతిబింబించాలి. 2023 గణాంకాలు ఇంకా ఖరారు కానందున 2022ను ప్రామాణికంగా తీసుకుంటే ప్రపంచంలో తొలి పది వస్తు ఎగుమతి దేశాల జాబితాలో మనకు చోటులేదు. పోనీ అంతర్గత డిమాండ్‌పెరిగితే డిసెంబరు నెలలో వస్తూత్పత్తి పిఎంఐ పద్దెనిమిది నెలల కనిష్టానికి ఎందుకు తగ్గినట్లు? విజువల్ కాపిటలిస్ట్ డాట్‌కావ్ సేకరించిన సమాచారం ప్రకారం 2022లో వివిధ దేశాల వస్తు ఎగుమతులు ఇలా ఉన్నాయి. 1. చైనా 3.6 లక్షల కోట్ల డాలర్లు, 2. అమెరికా 2.1ల. కో.డా, 3.జర్మనీ 1.7లక్షల కోట్ల డాలర్లు, 4. నెదర్లాండ్స్ 965.5 బిలియన్ డాలర్లు, 5. జపాన్ 746.9 బి.డా, 6. దక్షిణ కొరియా 683.6 బి.డా, 7. ఇటలీ 656.9 బి.డా, 8. బెల్జియం 632.9 బి.డా, 9. ఫ్రాన్స్ 617.8 బి.డా, 10. హాంకాంగ్ 609.9 బి.డా, 11. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 598.5 బి.డాలర్లుగా ఉన్నాయి. మన ఎగుమతులు 453.58 బి.డాలర్లు. ముందే చెప్పుకున్నట్లు పిఎంఐ ఒక దేశ ఆర్థిక రంగ పరిస్థితిని పూర్తిగా ప్రతిబింబించదు. అది ఇతర దేశాల పరిస్థితిని బట్టి ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు 2015 డిసెంబరు రెండున మింట్ పత్రిక విశ్లేషణలో వివిధ దేశాల పిఎంఐల వివరాలను ఇచ్చింది. దాని ప్రకారం జపాన్ 52.6 తో అగ్రస్థానంలో ఉండగా భారత్ 50.3, తైవాన్ 49.5, వియత్నాం 49.4, దక్షిణ కొరియా 49.1, చైనా 48.6, మలేషియా 47, ఇండోనేషియా 46.6గా ఉంది. అంటే మన దేశం అప్పుడే చైనా కంటే మెరుగైన స్థితిలో ఉన్నట్లే. అలాంటిది ఇన్ని సంవత్సరాల తరువాత కూడా ఎగుమతుల్లో ఎందుకు ఎదుగుదల లేదు. మేకిన్, మేడిన్ ఇండియాల జాడ ఎక్కడ? పిఐబి 2022 జూలై 29న విడుదల చేసిన సమాచారం ప్రకారం 2017 18లో జిడిపిలో వస్తు ఎగుమతుల శాతం 11.4 కాగా, 2021 22లో 13.3 శాతంగా పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల సగటు 11.78 శాతం ఉంది. వస్తు, సేవల ఎగుమతులు ఈ కాలంలోనే 18.8 శాతం నుంచి 21.4 శాతం మధ్య ఉన్నాయి. సగటు 19.5 శాతమే ఉంది. అందువలన వాటిలో కూడా పెద్దగా పెరుగుదల లేదు. మాక్రోట్రెండ్స్ అనే పోర్టల్ నిర్వహిస్తున్న సమాచారం ప్రకారం 2004 నుంచి 2013 వరకు ఏటా సగటున మన దేశ జిడిపిలో 22.1% ఎగుమతులు జరిగాయి. ఈ లెక్కన మోడీ ఏలుబడిలో దిగుమతులు పడిపోయినట్లా, పెరిగినట్లా ? చైనాలో మాంద్యం ఒప్పుకొన్న జిన్‌పింగ్ అనే శీర్షికలతో పాటు అనేక వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. ఆర్థికంగా చైనా ఎంతో ఇబ్బందుల్లో ఉందని, వాణిజ్యాలు గడ్డుస్థితిని ఎదుర్కొంటున్నాయని, జనాలు ఉపాధి పొందలేకపోతున్నారని, కొంత మందికి రోజువారీ అవసరాలు తీరడం లేదని, వర్తమాన స్థితి గురించి దేశాధినేత జి జిన్‌పింగ్ నూతన సంవత్సర సందేశంలో చెప్పినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. అసలు చైనా నేత ఏం చెప్పారు? జి జిన్‌పింగ్ చైనా భాషలో ఇచ్చిన సందేశాన్ని విదేశీ మంత్రిత్వశాఖ ఆంగ్లంలో అనువదించి విడుదలచేసింది. దానిలో అనేక ఆకాంక్షలను వెలిబుచ్చారు. వాటితో పాటు దిగువ మాటలను చెప్పారు. 'ప్రయాణం లో మనం కొన్ని ఎదురు గాలులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొన్ని సంస్థలు గడ్డు పరిస్థితిని ఎదుర్కొన్నాయి. కొంత మంది పౌరులు ఉపాధిని వెతుక్కోవడంలో, మౌలిక అవసరాలను తీర్చుకోవడంలో ఇబ్బందిని ఎదుర్కొన్నారు. కొన్ని ప్రాంతాలు వరదలు, తుపాన్లు, భూకంపాలు లేదా ఇతర ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొన్నాయి. ఇవన్నీ నా మదిలో అగ్రభాగాన ఉన్నాయి'. ఈ మాటలను పట్టుకొని చైనా ఆర్థిక స్థితి గురించి చిలవలు పలవలుగా వ్యాఖ్యానాలు చేశారు. జిన్‌పింగ్ గడచిన సంవత్సరంలో చైనా ఎదుర్కొన్న అంశాలను ప్రస్తావించారు.వాటిని విస్మరించి ఇబ్బందుల్లో ఉందన్న ప్రచారం చేస్తున్నారు.

# శ్రీ రంగనాయకుల స్వామి దేవస్థానం సన్నిధిలో నీల శుద్ధి చేసిన బిజెపి నాయకులు

పెబ్బేరు, జనవరి 18(తీన్మార్ న్యూస్): జనవరి 22 న రామజన్మభూమి అయోధ్య లో బాలరాముని ప్రాణప్రతిష్ట మన ప్రధాని మోడీజి చేయనున్న సందర్భంగా ప్రతిదేవాలయాన్ని శుభ్రంచేసె లో భాగంగా ఈ రోజు శ్రీరంగాపురం మండల అధ్యక్షుడు వెంకటస్వామి, పెబ్బేరు పట్టణ అధ్యక్షులు కంచ ఆంజనేయులు, పెబ్బేర్ రూరల్ మండల అధ్యక్షుడు భగవంతు యాదవ్, ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి, రాష్ట్ర బిజెపి కన్సిల్ న్యాయవాది మున్నూరు రవీందర్, శ్రీరంగాపురంలో శ్రీ రంగనాయకుల స్వామిని దర్శించుకున్న అనంతరం శ్రీరంగాపురం మండల కేంద్రంలో శ్రీ రంగనాయకుల స్వామి సన్నిధిలో నీళ్లతో శుద్ధి చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు న్యాయవాది మున్నూరు రవీందర్ మాట్లాడుతూ ఈరోజు నుంచి మూడు రోజులు వరుసగా ప్రతి గ్రామంలో దేవస్థానం తోపాటు దేవస్థానం సన్నిధిలో గల ప్రదేశంలో శుభ్రం చేయాలని వారన్నారు. భారతదేశంలో పాటు ప్రపంచ దేశాలు ఈరోజు 500 సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న మన కల నెరవేరుతున్న సందర్భంగా అయోధ్యలో శ్రీరామ జన్మభూమి బాల రాముని ప్రాణ ప్రతిష్టఈనెల 22వ తారీఖున భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్ట సందర్భంగా ప్రజలు రామభక్తులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ప్రతి గ్రామంలో దేవస్థానాలను నీళ్ల శుద్ధి చేసి శుభ్రంగా ఉంచాలని వారన్నారు. ఈనెల 22వ తారీకు వరకు ప్రతి ఒక్కరు ఈ మహోత్సవమైన కార్యక్రమంలో



భాగ స్వాములు కావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి, రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర కౌన్సిల్ న్యాయవాది మున్నూరు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా అసెంబ్లీ కోకన్వీనర్ దాసోజు ప్రవీణ్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్, జిల్లా బిజెపి కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకట్రాం రెడ్డి, జిల్లా బిజెపి సెక్రెటరీ రామ్మోహన్, వనపర్తి టౌన్ ప్రెసిడెంట్ బచ్చు రాము, బిజెపి సీనియర్ నాయకులు ఓం ప్రకాష్ చారి, జగదీశ్వరయ్య స్వామి, మండల ఉపాధ్యక్షులు దేవేందర్ నాయుడు, మండల కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మురళీధర్ ఆచారి, మండల ప్రధాన కార్యదర్శి విష్ణు సర్వేశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టుకు సముచిత స్థానం కల్పించాలి

**- గత ప్రభుత్వం దళిత జర్నలిస్టులను విస్మరించింది**

**- డిప్యూటీ సిఎం భట్టికి వినతి పత్రం అందజేసిన దళిత జర్నలిస్టులు**



పెబ్బేరు, జనవరి 18(తీన్మార్ న్యూస్): దళిత జర్నలిస్టుకు సముచిత స్థానం కల్పించాలని, గత ప్రభుత్వం దళిత జర్నలిస్టులను విస్మరించిందని, ప్రెస్ అకాడమీ చైర్మన్ దళిత జర్నలిస్టులకు ఇవ్వాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు అన్నారు. గురువారం హైదరాబాద్ లోనిహోప్రజాభవన్ (ప్రగతి భవన్) లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువతో ఘనంగా సన్మానించిన అనంతరం, దళిత జర్నలిస్టుల ఫోరం డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ జర్నలిస్టులను విస్మరించారని, మన ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఫిబ్రవరి లో దళిత జర్నలిస్టుల ఫోరం తరపున, దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆయా శాఖల చైర్మన్లు, ముఖ్య ప్రజాప్రతినిధులకు హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో ఆత్మీయ సన్మానం ఉంటుందని అధ్యక్షుడు కాశపోగు జాన్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్టంలో ఉన్న దళిత జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సన్మాన కార్యక్రమ కరపత్రాన్ని కూడా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు రాజు, జగత్ ప్రకాష్, రత్న కుమార్, రాష్ట్ర నాయకులు పెద్దిగారి స్వామి, వనపర్తి జిల్లా అధ్యక్షుడు ధనుష్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు టి యాదగిరి, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్, ఉపాధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# జోరుగా మట్టి దందా

**- అధికారులకు ముడుపులు సహజ సంపదకు తూట్లు**

**- నాయకుల అండదండలతో యథేచ్ఛగా రవాణా అన్ని స్థానికుల ఆరోపణ**

**- మాఫియాకు అడ్డుఅదుపు లేదు**

**- రాత్రి వేళల్లో యాథేచ్ఛగా రవాణా**

**- ప్రభుత్వ ఆదాయానికి రూ. కోట్లలో గండి**

**- మామూళ్ల మత్తులో అధికారులు**

**- తరిగిపోతున్న సహజసంపద**



నాగిరెడ్డిగూడెంలో గ్రామానికి అనుకోని ఉన్న గుట్టలను మట్టి మాఫియా తోడేస్తున్న అధికార యంత్రంగం తమకేమి పట్టనట్లుగా వ్యవహరించడంపై విమర్శలు వస్తున్నాయి. దందా అంత అధికారుల కనుసన్నలో జరుగుతుందనే అభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి.

పాలకవీడు, జనవరి 18(తీన్మార్ న్యూస్): పాలకవీడు మండలంలోని నాగిరెడ్డిగూడెం లోని పంట పొలాలలో ఉన్న మట్టినీ కొంత మంది అక్రమార్కులు అక్రమార్జన ధ్యేయంగా జిల్లాలు, రాష్ట్రాలు దాటిస్తున్నారు. ప్రదేశాలను బట్టి భూములకు డిమాండ్ ఉండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకుంది. ఇండ్ల నిర్మాణానికి రియల్ ఎస్టేట్ భూములు చదును చేయడానికి మట్టికి డిమాండ్ పెరిగింది. దింతో ప్రభుత్వ భూములు ఖాళీ స్థలాలపై మట్టి మాఫియా కన్నుపడింది. దగ్గరగా ఉన్న మట్టి గుట్టలను కారాగాదిస్తున్నారు. ప్రతి రోజు కొన్ని వందల టిప్పర్లు మోరాన్ని రాత్రికి రాత్రే తరలిస్తున్నారు. ప్రభుత్వ భూములు రెవిన్యూ శాఖ అనుమతి లేకుండానే మట్టిని తరలిస్తున్నారు

**రాత్రికి రాత్రే తవ్వకాలు**

చెరువు మట్టి తవ్వకాలు తరలింపు అంతా అర్ధరాత్రి వేళల్లోనే చేపడుతున్నారు అధికారుల నిఘా తక్కువ ఉండడంతో రాత్రి 7 గంటల నుంచి తెల్లవారుజాము వరకు నల్లమట్టిని తరలిస్తున్నారు. జానపహాడ్ నుంచి దిర్శించర్ల ఇటుక బట్టీలకు మట్టిని తరలించి ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారు. తమ ప్రాంతంలోని సహజ వనరులైన మట్టిని తరలించడంపై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చివరికి గ్రామంలోని అటవీ ప్రాంతం కూడా వదలకుండా తవ్వకాలు చేపడుతున్నారని గ్రామస్థులు వాపోతున్నారు.

**ప్రభుత్వ ఆదాయానికి గండి**

అధికారుల అలసత్వంతో చెరువు మట్టి మాఫియా దర్జాగా పెట్రోగిపోతున్నారు. చెరువు నల్లమట్టిని తరలిస్తూ కోట్లాది రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. చెరువు మట్టి తవ్వేందుకు జలవనరుల శాఖ రెవిన్యూ శాఖ అనుమతి తప్పనిసరి చెరువు మట్టి తరలింపునకు శాఖల అనుమతులు ఇస్తారు. ఇవేమి లేకుండా ప్రభుత్వ ఆదాయాన్ని గండికోడుతూ జలవనరుల శాఖ రెవిన్యూ అధికారులకు మామూళ్లు ముట్టచెబుతున్నారనే విమర్శలు ఉన్నాయి. చెరువు మట్టి తరలించే క్రమంలో అడ్డుకోవాలని చూస్తే వారిపై దాడులకు కూడా వెనకాడరనేది స్థానికుల ఆరోపణ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చెరువు మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# మైనార్టీ గురుకుల కళాశాలలో ఆన్లైన్ దరఖాస్తులకు ఆహ్వానం

గోదావరిఖని టౌన్ జనవరి 18.స్థానిక గౌతమీనగర్లోని మైనార్టీ జూనియర్ (బాలుర) కళాశాలలో 2024-25 విద్యాసంవతర్సరంకి గానూ ఎంపిసీ, బైపిసీ ప్రథమసంవత్సరం ((గ్రూపులకు ఆన్లైన్ దరఖాస్తులు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మీర్జా సిరాళ బేగ్ తెలిపారు. ప్రస్తుతం 10 వ తరగతి చదువుచున్న మైనార్టీ మరియు మైనార్టీ యేతర విద్యార్థులు దరఖాస్తుకు అర్హులని చెప్పారు. ఎంపిసీనందు మైనార్టీలకు 30, మైనాటీ యేతరులకు 10, బైపీసీనందు మైనార్టీలకు 30, మైనార్టియేతరులకు 10 సీట్లు ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు కొరకు పాస్పోర్టు సైజు ఫోటో, విద్యార్థి సంతకం, ఆధార్ కార్ట్ జిరాక్స్, ప్రస్తతం చదువుచున్న తరగతివివరాలు అవసరమని తెలియజేశారు. అడ్మిషన్ పూర్తి వివరాల కొరకు కళాశాలలో నేరుగా 9948978628, 9949258084, 9849985859 నంబర్లలో సంప్రదించవచ్చని ఖాజీ ముహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ TMREIS కౌన్సిలర్ తెలిపారు

# కొలనుపాకలో రాములోరి అక్షింతలు, ప్రమిదల పంపిణీ



ఆలేర, జనవరి 18(తీన్మార్ న్యూస్): శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర రాములవారి స్పర్శ అక్షంతలను మరియు దాత అనంతుల సోమిరెడ్డి సమకూర్చిన ఇంటింటికి ఐదు ప్రమిదలను గురువారం మండలంలోని కొలనుపాకలో భక్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గాదె సోమిరెడ్డి, తేరాల నరసింహులు, అంకం రాజు, వంటేరు భాస్కర్ రెడ్డి, వాసం కిషోర్, తదితరులున్నారు.

# మంత్రి కోమటిరెడ్డి ని కలిసిన ఇంజ మహేష్



రాజాపేట, జనవరి 18(తీన్మార్ న్యూస్): హైదరాబాదులో ఐఎన్టియుసి-327 ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్ అండ్ బి, సినీ ఆటోగ్రాఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని ఐఎన్టి యు సి-327 బోనగిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ మహేష్ కలిసి, శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో, ఐ ఎన్ టి యు సి -327 స్టేట్ ప్రెసిడెంట్ సురేష్, విద్యుత్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కేసరి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**- ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

ఆలేరు, జనవరి 18(తీన్మార్ న్యూస్): ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాసంలో గురువారం తెలంగాణ కేసరి 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి మీడియా అని,నేటి సమాజంలో పత్రిక పాత్ర కీలకమైందని, ప్రజలను చైతన్యవంతం చేసి, సమస్యలను వెలికి తీసి, వాటిని పరిష్కారం చూపే దిశగా తెలంగాణ కేసరి ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ కేసరి యాజమాన్యానికి, పత్రిక మిత్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, తుర్కపల్లి మండల మాజీ అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్ రెడ్డి, భాస్కర్ నాయక్, ఆలేరు నియోజకవర్గం బీర్ల ఫౌండేషన్ ఇన్చార్జి బత్తిని ఉప్పలయ్య గౌడ్, తెలంగాణ కేసరి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి మచ్చ రమేష్, ఆత్మకూర్ యం మండల రిపోర్టర్ పెండెం పురుషోత్తం, మచ్చ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాలకు ఒకటే క్రీడాప్రాంగణం

కనగల్, : క్రీడా ప్రాంగణాల ఏర్పాటులో అధికారులు విచిత్రంగా వ్యవహరించారు. ఒకే స్థలంలో రెండు క్రీడా ప్రాంగణాలని పేర్కొంటూ రెండేసి బోర్డులు ఏర్పాటు చేశారు. అయినా.. అక్కడ కనీస వసతులు ఏర్పాటు చేయకపోవడంతో క్రీడాకారులకు ఉపయోగం లేకుండాపోయింది. గ్రామీణ యువతను ఆటల్లో ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. లచ్చుగూడెం గ్రామంలో మాత్రం స్థలం లేకపోవడంతో రెండు కిలోమీటర్ల దూరంలోని ఆవాస గ్రామమైన తిమ్మాజీగూడెంలో స్థలం ఎంపిక చేశారు. ఆవాస గ్రామంలో కూడా క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని అప్పటి ప్రభుత్వం సంకల్పించడంతో అదే స్థలంలో మరో బోర్డు ఏర్పాటు చేశారు. స్థలం ఒక్కటే గాని బోర్డులు మాత్రం రెండు ఏర్పాటు చేశారు. ప్రాంగణంలో వసతులు లేకపోవడంతో కంప చెట్లు దర్శనం ఇస్తున్నాయి. ఒక్కోదానికి రూ. 2.5 లక్షలకు పైగా ఖర్చు చేశారు. గ్రామాల్లో మెరికల్లాంటి క్రీడాకారులు ఉన్నా ప్రాంగణాల్లో మౌలిక వసతులు లేక వారి ప్రతిభ మసకబారుతోంది.

# అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- అంగన్వాడి కేంద్రాల పనితీరు అభినందనీయం**

**- సర్పంచ్ భోగాల వీరారెడ్డి**



పాలకవీడు, జనవరి 18(తీన్మార్ న్యూస్): పాలకవీడు మండలంలోని బత్తల పాలెం గ్రామంలో అంగన్వాడి కేంద్రాలు 1. 2, తల్లుల కమిటీ సమావేశం లో స్థానిక సర్పంచ్ భోగాల వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రాల పనితీరును మరియు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు బాధితులకు పిల్లలకు పౌష్టికాహారం గుడ్లు బాలామృతం అందుతున్నాయా? భోజనాలు మంచిగా ప్రభుత్వ మెనూ ప్రకారం పెడుతున్నారా అని ఆయన తల్లులను ప్రశ్నించారు.

దీనికి సమాధానంగా తల్లులు ప్రతినెల 16 కోడిగుడ్లు బాలామృతం ఒక ప్యాకెట్ అందిస్తున్నారని వారు తెలిపారు. అదేవిధంగా బాలింతలకు కేంద్రాల్లో ప్రతిరోజు ఏ వారం ఏది వండుతున్నారని ఆయన ప్రశ్నించగా మెనూ ప్రకారం గుడ్డు కూర ఆకుకూర పప్పు సాంబారు వండి పెట్టుచున్నారని తల్లులు తెలిపారు. అదేవిధంగా గర్భిణీలను బాలింతల కు ప్రతి నెల మొదటి శనివారం వ్యాక్సినేషన్ చేస్తున్నారని ప్రతిరోజు బరువులు తీస్తున్నారని తెలిపారు. సర్పంచ్ గారు స్పందిస్తూ అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ అంగన్వాడీ టీచర్లను అభినందించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు బాలింతలు పిల్లలు అందుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించి అంగన్వాడీ కేంద్రాలను బలోపితం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉప్పెల్లి బాబు, గ్రామపంచాయతీ కో ఆప్షన్ సభ్యులు కందగట్ల భానుమతి, అంగన్వాడీ టీచర్లు దేవరకొండ జానకమ్మ, సింగిరి కొండ ప్రేమలత, ఆశా వర్కర్లు పిన్నెల్లి జ్యోతి, ఊటుకూరి నాగ సుకన్య, తల్లులు గర్భిణులు రమ్య, భవాని, నాగలక్ష్మి, నాగమణి, అఖిల, మహేశ్వరి, వెంకమ్మ, వీరమ్మ, కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి జిల్లా ఉపాధ్యక్షునిగా కన్నెగంటి వెంకటాచారి






రామన్నపేట, జనవరి 18(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి బిజెపి జిల్లా అధ్యక్షుడు పివీ శ్యామ్ సుందర్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం రామన్న పేట రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన సమావేశంలో యాదాద్రి భువనగిరి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా రామన్నపేట ప్రాంతానికి చెందిన కన్నెగంటి వెంకటాచారి కి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ మైళ్ళ నర్సింహా, కో కన్వీనర్ మద్దూరి ప్రభాకర్ రావు, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము యాదయ్య, సీనియర్ నాయకులు కట్కూరి బిక్షపతి, సిందం లింగయ్య, కూనురి సుధాకర్, కడగంచి జంగయ్య, గొరిగే బీరప్పు, కానుగంటి అంజయ్య, ఏలూరి రవి యాదవ్, లక్ష్మణ్, చిన్నపాక స్వామి, అంజయ్య, శుభకోటి శశి కృష్ణమాచారి, తదితరులు పాల్గొన్నారు.




**- అంధకారంలో సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం**

**- బకాయిలు చెల్లించలేక పోవడం తో కరెంటుకు కట్ చేసిన సెస్ అధికారులు**

**- ఇదేంటని ప్రశ్నించిన అధికారులకు వింత సమాధానాలు చెప్తున్న ఛైర్ పర్సన్**

# బకాయిపడ్డ బల్దియా



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, జనవరి 18(తీన్మార్ న్యూస్): సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం విద్యుత్ సంస్థకు ఒక కోటి 58 లక్షల రూపాయలు బకాయి ఉన్నట్లుగా బకాయిని కట్టాలని పలుమార్లు నోటీసులు పంపించినా ఎలాంటి ఉలుకు పలుకు లేకపోవడంతో సెస్ కార్యాలయం ఉద్యోగులు విద్యుత్తును మున్సిపల్ కార్యాలయా నికి మరియు ధోభీఘాట్, మిని స్టేడియంతో పాటు సిరిసిల్లలోని పలు మేజర్ ప్రాంతాలకు కరెంట్ సరఫరాను నిలిపివేయడం జరిగిందని సెస్ అధికారులు తెలిపారు. ఇంత బతుకు బతికి పట్టణాన్ని ఒక పెద్దమనిషి గుప్పిట్లో పెట్టుకొని పట్టణ కేంద్రాన్ని అంధకారంలోకి నెట్టడం అలాగే ఎలాంటి నూతన నిర్మాణాలైన లక్షల్లో ముట్టచెప్పందే పర్మిషన్ ఇవ్వని మున్సిపాలిటీ అధికారులు ఇలా నలుగురి ముందు జరిపడ్డట్టుగా జరిగిందని ఇకనైనా బల్దియాని నడిపిస్తున్న పెద్దమనుసులు పాతబకాయిలు చెల్లించి నగర అభివృద్ధికోరకు పాటుపడాలని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తూన్నారు.

# ఎన్టీఆర్ కి ఘనంగా నివాళులు

**- ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణి**

**- చేసిన టీడీపీ నాయకులు**



రామన్నపేట, జనవరి 18(తీన్మార్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ కీర్తిశేషులు నందమూరి తారకరామారావు 28 వ వర్ధంతి సందర్భంగా రామన్నపేట తెలుగుదేశం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా నివాళులు అర్పించి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహ, తెలుగురైతు రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి లు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు ఒక యుగపురుషులు అని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటిచెప్పిన మహానుభావుడు అని, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వాలని, తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలలలోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాజకీయాల్లో పెను మార్పులకు శ్రీకారం చుట్టిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో టి.యన్.యస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్, తెలుగు యువత మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, బిసి సెల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పున్న వెంకటేశం, రైతు నాయకులు మామిడి పద్మా రెడ్డి, నాయకులు పోచబోయిన నరసింహ, బత్తుల సత్యం, ఉప్పల ప్రభాకర్, ఉప్పల సత్యనారాయణ, దిండిగాళ్ల రాములు, గోసిక చక్రపాణి, గాదె జానీ, సాయని శేఖర్, గంజి వీరయ్య, కొంపల్లి వీరేశం, రాపోలు బలరాములు, నీల నరేష్, నీల హరిబాబు, అయిలయ్య, వడ్లకొండ సత్తయ్య, మాంద్ర మల్లేశం, శ్రీ రామ్ తదితరులు పాల్గొన్నారు.




# అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

**- తుర్కపల్లి తహశీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ**

**- జిల్లా కలెక్టర్ జెదెంగే హనుమంతు కొడింబా ఆదేశాలు జారీ**






భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 18(తీన్మార్ న్యూస్): జనవరి 1 వ తేదీ 2024 నాటికి 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. గురువారం నాడు ఆయన తుర్కపల్లి తహశీలుదారు కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా ఫామ్ 6, 7 దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జనవరి 1 వ తేదీ 2024 నాటికి 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని, మార్పులు, చేర్పులకు సంబంధించి ఈనెల 22 వరకు దరఖాస్తుల స్వీకరణ ఉన్నందున క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే ద్వారా పరిశీలించి నివాసం ఉన్న వారికి ఓటు హక్కు కల్పించాలని, నివాసం మారిన వారిని ఫారమ్ 8 ద్వారా దరఖాస్తు చేయించాలని తెలిపారు. అలాగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికలకు సంబంధించి ఓటు నమోదు దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ దేశ్యానాయక్, సిబ్బంది ఉన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ మండల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని పరిశీలించి ఉపాధి హామీ పనులకు సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులలో ఎలాంటి పెండింగ్ ఉండవద్దని, పనుల రికార్డులు సకాలంలో నమోదు చేసి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ రికార్డులను, రిజిష్టర్లను జాగ్రత్తగా నిర్వహించాలని కార్యాలయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి బి.వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.



# చనిపోయిన జీపీ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

**- మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతినే కొనసాగించాలి**

**- వెంటనే ప్రమాద బీమా 10లక్షలు ఇవ్వాలి**

**- విధుల్లో... ఎన్నో ఇబ్బందులు**

**- ఒకే కార్మికుడు అనేక పనులు విధానాన్ని రద్దు చేయాలి**

**- కార్మికులపై పని భారం పెరిగి ఒత్తిడికి గురి**

**-చనిపోయిన కార్మికుల కుటుంబాలు వీధిన పడ్డాయి**

**- మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి వినతి**

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు**

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్**



దేవరకద్ర ప్రతినిధి, జనవరి 18(తీన్మార్ న్యూస్): ప్రమాదంలో చనిపోయిన గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతినే కొనసాగించాలని సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వనపర్తి జిల్లా, మదనాపురం మండలం కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ రామన్ పాడు గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు నాలుగు రోజుల క్రితం విధి నిర్వహణలో ఉండగా విద్యుత్ షాక్ గురయ్యాడు హైదరాబాదు గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బుధవారం రోజు మృతి చెందాడు కొత్తపల్లి గ్రామానికి చెందిన తిరుపతయ్య విధి నిర్వహణలో ఉండగా ట్రాక్టర్ ప్రమాదంలో చనిపోయాడని, మదనాపురం మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు ప్రభాకర్ ప్రమాదంలో చనిపోయాడు మరియు గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ ప్రమాదంలో పాండు నాయక్ చనిపోయాడని ప్రభుత్వం నుండి వీరికి ఎలాంటి సహాయం అందలేదని సూచించారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలు వీధిన పడ్డాయని, గత ప్రభుత్వం కార్మికులను పట్టించుకోలేదు కాంగ్రెస్ ప్రభుత్వమైన స్పందించి చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టినట్టుగా కనీస వేతనం 21 వేల రూపాయలు మల్టీపర్పస్ విధానం రద్దు ఎనిమిది గంటల పని విధానం చనిపోయిన వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ ఇవ్వాలని ఎమ్మెల్యే ని కోరారు. వారిపై పనిభారం పెంచేందుకు గత ప్రభుత్వం జీవో 51ను రూపొందించి ఒకే కార్మికుడు అనేక పనులు చేయాలనే 'మల్టీపర్పస్' విధానాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ఈ విధానంతో ఒక కార్మికుడు తమ విభాగం పనులు చేస్తూనే ఇంకా అనేక రకాల పనులు చేయాల్సి వస్తున్నది. దీనిని ఆయుధంగా తీసుకున్న సర్పంచులు కార్మికులతో అనేక పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఫలితంగా కార్మికులపై పని భారం పెరిగి వారు ఒత్తిడికి గురి కావాల్సి వస్తున్నదని అన్నారు. అంతకుముందు,కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్మికుడు తిరుపతయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం వెంకట్ రాములు, గ్రామపంచాయతీ యూనియన్ మదనాపూర్ మండల అధ్యక్షులు రాజు, నాయకులు మధు, తదితరుల పాల్గొన్నారు.

# బెజ్జంకి వెంకట నర్సింహారెడ్డి సేవలు మరువలేనివి

**- సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్**



భువనగిరి టౌన్, జనవరి 18(తీన్మార్ న్యూస్): మండలంలోని బస్వాపూర్ గ్రామ సర్పంచిగా విశిష్ట సేవలందించిన బెజ్జంకి వెంకట నర్సింహారెడ్డి సేవలు మరువలేనివని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మాజీ సర్పంచ్ బెజ్జంకి వెంకట నర్సింహారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ మాట్లాడుతూ 1982 నుండి 1987 వరకు బెజ్జంకి వెంకట నర్సింహారెడ్డి గ్రామానికి సర్పంచిగా సేవలందించి, పాఠశాల నిర్మాణం, వాటర్ ట్యాంక్ నిర్మాణం, ఇల్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టిన గొప్ప సేవాతత్పరుడని ఆయన అన్నారు. తాగునీటి కోసం బోర్లు వేయించడమే కాకుండా, బస్వాపూర్ నుండి ముత్తిరెడ్డిగూడెం వరకు మట్టిరోడ్డు నిర్మాణం లాంటి అభివృద్ధి పనులు వెంకట నర్సింహారెడ్డి కాలంలోనే జరిగాయని ఆయన గుర్తు చేశారు. బస్వాపూర్ గ్రామంలో పాఠశాల నిర్మాణం కోసం కొంత స్థలాన్ని దానం చేసిన వెంకట నర్సింహారెడ్డి సేవలు చిరకాలం నిలిచిపోతాయని ఆయన అన్నారు. గ్రామాన్ని ఎవరు అభివృద్ధి చేసినా, అభివృద్ధికి సహకరించినా వారి సేవలను భవిష్యత్తరాలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. బెజ్జంకి వెంకట నర్సింహారెడ్డి వర్ధంతి కార్యక్రమంలో వికలాంగుల పరిరక్షణ కమిటీ జిల్లా డైరెక్టర్ మచ్చ ఉపేందర్, అంగన్వాడీ కార్యకర్తలు అన్నంపట్ల రేణుక, షాహీనాబేగం, బాగ్యమ్మ, బాలమణి, గ్రామస్థులు మచ్చ ఎల్లేష్, ఉడుత బాలయ్య, ముదిగొండ వెంకటయ్య, ఉడుత వెంకటేష్, కళ్ళెం సుష్మా, విద్యార్థులు పాల్గొన్నారు.



# వెలిమినేడు పాలిట శాపాలుగా మారిన కంపెనీలు

### -12కు పైగా కాలుష్యపు కంపెనీలు
### - ఎంపీఎల్ కంపెనీ విస్తరణకు ఏర్పాట్లు
### - వద్దంటూ గ్రామస్థుల ఆందోళన

నల్లగొండ జిల్లా ప్రతినిధి, జనవరి 18(తీన్మార్ న్యూస్): జిల్లాలోని చిట్యాల మండలం, వెలిమినేడు గ్రామంలో దాదాపు 12కి పైగా కాలుష్యపు, విషపూరితపు కంపెనీలున్నాయి. అందులో ఒకటి ఎంపీఎల్ స్పాంజ్ ఐరన్ స్టీల్ కంపెనీ 2006 సంవత్సరంలో ఎంపీఎల్ స్టీల్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ ను 32 ఎకరాలలో సర్వే నెంబర్లు - 295, 299, 300 విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. ఈ కంపెనీలో ముఖ్యంగా బొగ్గు, ఇతర కెమికల్స్ అధికంగా వినియోగిస్తారు. దీంతో దుమ్ము, ధూళి రూపంలో పొగ విపరీతంగా వస్తుంటుంది. దీని ఫలితంగా వెలిమినేడుతో పాటు చుట్టు పక్కల గ్రామాలైన బొంగోని చెర్వు, పేరేపల్లి, పిట్టంపల్లి, ఏపూర్, చిన్నకాపర్తి పరిధి గ్రామాల్లోని పొలాలు, తోటలు పూర్తిగా నాశనమయ్యాయి. పొగతో పాటు కంపెనీల కాలుష్యం వల్ల అక్కడి భూగర్భజలాలు కెమికల్స్ లా తయారయ్యాయి. బోరు వేస్తే కెమికల్ వాటర్ బయటికి వస్తుంది. అదే విధంగా పచ్చగా ఉండాల్సిన చెట్లు, బొగ్గు, దుమ్ము, ధూళితో నల్లగా మారాయి. పశువుల మేతకు కూడా గడ్డి ఉపయోగపడని పరిస్థితి వచ్చింది. దీని పై స్థానికులు గతంలో ఒకసారి కోర్టుకు వెళ్లడం కూడా జరిగిందని, ఎంపీఎల్ పరిశ్రమ వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని అధికారుల విచారణలో తేలింది. దీంతో కోర్టు ఆదేశాలానుసారం 5 సంవత్సరాలు కంపెనీని మూసి వేశారు. ఆ తర్వాత కంపెనీ వల్ల పర్యావరణం కలుషితం కాకుండా నడిపిస్తామని అప్పటి బీఆర్ఎస్ పెద్దలతో కంపెనీ యాజమాన్యం మంతనాలు జరిపారు. ప్రభుత్వాన్ని,





కోర్టును తప్పుదోవ పట్టించి చివరకు యాజమాన్యం కంపెనీని రీ ఓపెన్ చేసింది. అధికార అండతో కంపెనీలో యదావిధిగానే ఉత్పత్తి జరిపారు. స్థానికులు దీని పై ఆందోళన చేస్తే పోలీసులు వచ్చి అరెస్ట్ చేశారు. గతంలో కూడా ఈ కంపెనీల వల్ల అనేక ప్రమాదాలు జరిగితే క్షణంలో పోలీసులు అక్కడ వచ్చి వాలుతారు. కంపెనీ ఆస్తుల రక్షణ పేరుతో పోరాటం చేస్తున్న వారిని అరెస్ట్ చేసి కేసుల పాలు చేస్తున్నారు. మా ఊరికి వచ్చి, మా ఊర్లో మీ పెత్తనం ఏందని ప్రశ్నిస్తే కూడా అరెస్ట్ చేసిన దాఖలాలున్నాయి. కంపెనీ విస్తరణకు సంబంధించి జనవరి 19 శుక్రవారం ప్రజాభిప్రాయ సేకరణ జరగనుంది. ఈ కంపెనీ వల్ల ఇప్పటికే ఊరు ఆగమైతుందని, ఇంకా విస్తరిస్తే తమ ప్రాణాలతో చెలగాటమాడడమేనని వెలిమినేడు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెలిమినేడును ఇండస్ట్రీయల్ ఏరియాగా చేస్తే తమ బతుకు ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. ఎంపీఎల్ పరిశ్రమ విస్తరణ జరిగితే రాబోయే 2 ఏండ్లలో దాదాపు 5 ఊర్లు వల్లకాడు కానున్నాయి. ప్రజాభిప్రాయ సేకరణ ఉందని చెప్పి కంపెనీలో ఉండే రెండు క్లీమ్స్ ను గత నెల రోజుల నుండి మూసి వేయడం జరిగింది.



ఈ క్లిమ్స్ రన్నింగ్ లో ఉంటే వాటి నుండి వెలువడే దుమ్ము, ధూళి చుట్టుపక్కల ఉన్న చెట్ల పైన, ఇండ్ల పైన, సమీప గ్రామాల పైన పడి కంటికి కనిపించే విధంగా ఉంటుందని ఈ క్లిమ్స్ ను మూసేశారు.

ఇప్పటికే ఈ కంపెనీ చుట్టూ ఉన్న గ్రామాలలో ప్రజలు భయభ్రాంతులకు మరియు అనారోగ్యానికి గురవుతున్నారు. వెలిమినేడులో ప్రస్తుతం ఉన్న కంపెనీలను తొలగించడంతో పాటు, కొత్త కంపెనీలకు ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు ఇవ్వవద్దని గ్రామస్థులు కోరుతున్నారు. ఎంపీఎల్ పరిశ్రమ విస్తరణను వెంటనే ఆపాలని, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తప్పుడు రిపోర్టులను నమ్మవద్దని, వెంటనే కంపెనీ విస్తరణను ఆపాలని వారు కోరుతున్నారు. ఇప్పటికే గ్రామానికి చెందిన యువకులు, పలు రాజకీయ పార్టీల వారు జిల్లా కలెక్టర్, ఆర్డీవో, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి, ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు. ఈ పరిశ్రమ విస్తరణ ఎట్టి పరిస్థితుల్లో జరపవద్దని, కొంత మంది తమ కాంట్రాక్టుల కోసం, స్వలాభం కోసం ఆశపడి ఊర్లను ఆగం చేయవద్దని కోరుతున్నారు.



మా గ్రామంలో ఇప్పటికే అనేక కంపెనీలు ఉండడం వల్ల విపరీతమైన కాలుష్యం వస్తుంది. రాత్రుళ్లు ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఎంపీఎల్ కంపెనీ విస్తరణను ఆపాలి. లేకుంటే మరో ప్రజా ఉద్యమం తప్పదు. గత ప్రభుత్వం చేసిన తప్పును కాంగ్రెస్ ప్రభుత్వం చేయవద్దు. ప్రజాతిరుగుబాటుకు గురి కావద్దు. మా ఊరును కాపాడుతారన్న నమ్మకం ప్రభుత్వం పై ఉంది. జిల్లా మంత్రులు కూడా జోక్యం చేసుకొని విస్తరణను ఆపడంతో పాటు గ్రామాన్ని కాపాడాలి.

**- పాలగొని శివప్రసాద్, ( గ్రామ యువకుడు )**



# పనులు చేసే నాయకులకే ప్రజల మద్దతు



మంచిర్యాలటౌన్, : ప్రజల అవసరాలను తెలుసుకుని పనులు చేసే నాయకులకే జనం మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఐదోవార్డు మజీద్‌వాడలో కౌన్సిలర్ సుదమల్ల హరికృష్ణతో కలిసి పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలోనే అమలవుతున్నాయని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనా విధానమే కారణమని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆలోచనల్లో నుంచి పుట్టుకువచ్చిన సంక్షేమ పథకాలు దేశంలోనే అద్భుతంగా నిలుస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, రైతుబంధు, కంటివెలుగు, కేసీఆర్ కిట్, ఉచిత విద్యుత్, నిరంతర విద్యుత్, కేజీ టూ పీజీ ఉచిత విద్య, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, తదితర కార్యక్రమాలు ఉన్నాయని తెలిపారు. మంచిర్యాల మున్సిపాలిటీలో అన్ని వార్డులకూ సమ ప్రాధాన్యమిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని, తమ పార్టీ కౌన్సిలర్లు నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ వార్డు అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని పేర్కొన్నారు. కొంతమంది నాయకులు పనిగట్టుకుని బద్నాం చేసే పనిలో నిమగ్నమయ్యారని, వారికి ఏది చేసినా నచ్చడం లేదని, వారికి అభివృద్ధి చేయడం ఇష్టం లేనట్లున్నదని ఎద్దేవా చేశారు. అలాంటి నాయకులకు ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు షేక్ తాజ్‌బాబా, యూత్ ప్రెసిడెంట్ ప్రశాంత్, చిట్టిబాషా, ఆవునూరి రవి, ఎర్రోళ్ల శ్రీనివాస్, బాబూరావు, జావిద్, కడమ నర్సయ్య, మహేశ్, అమ్జద్, తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహణ





నేరేడుచర్ల, జనవరి 18(తీన్మార్ న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ లో భాగంగా ఆలయ స్వచ్ఛభారత్ కార్యక్రమం మేరకు నేరేడుచర్ల పట్టణంలోని రామపురం రామాలయంలో రామాపురం రామాలయ స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. గుడిలో, గుడి చుట్టూ చెత్త, చెట్లు చామలు వంటి ఇతర అపరిశుభ్రతతో ఉన్న రామాలయంలో మొత్తం శుభ్రం చేసి ఆలయాన్ని మొత్తం కడిగి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ముగించారు..ఈ కార్యక్రమంలో బిజెపి హుజూర్నగర్ నియోజకవర్గ నాయకురాలు చల్ల శ్రీలతరెడ్డి, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొణతం నాగిరెడ్డి, ఉరిమళ్ళ రామమూర్తి గారు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రాజేష్ రెడ్డి, బూత్ ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, కిసాన్ మోర్చా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు యడవల్లి సైదిరెడ్డి, పూర్ణ చంద్ర, శంకర్ రెడ్డి, శ్రీపాద వేణు, యువజన నాయకులు కాల్వ సైదులు ఆఫీస్ ఇన్చార్జి దేవిరెడ్డి నాగిరెడ్డి, కార్యకర్తలు అభిమానులు కొణతం సాయి, సాయికిరణ్ రెడ్డి, రూపానీ ఉదయ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# తొలగిస్తారా.. కొనసాగిస్తారా!

## రేషన్ సరకులు తీసుకోని వారి జాబితా గుర్తింపు

### కొత్త కార్డుల మంజూరుపై అర్హుల్లో ఆశలు



పెద్దపల్లి :దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. ఈ మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇటీవల ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సేకరించారు. కార్డు ఉండీ కొన్నేళ్లుగా సరకులు తీసుకోని వారిపై దృష్టి సారించారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సహాయంతో జిల్లాల వారీగా ఇప్పటివరకు సరకులు పొందని వారి రేషన్ కార్డుదారులను గుర్తించారు. ఆహారభద్రత కార్డులను ఇబ్బడిముబ్బడిగా ధనవంతులకు కూడా పంపిణీ చేయడంతో సరకులు తీసుకెళ్లడం లేదని నిర్ధారణకు వచ్చారు. వీరిని తొలగించడమా? లేక కొనసాగించడమా? అనే విషయమై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. దీంతో బోగస్ కార్డుల తొలగింపుతో పాటు కొత్త కార్డులు మంజూరు కానున్నాయి. నిత్యావసర సరకుల పంపిణీలో అక్రమాల నివారణకు బయోమెట్రిక్ విధానం అమలు చేస్తున్నారు. సొంత స్థలంలో కార్డు కలిగి ఉండి, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు ఎక్కడ నుంచి అయినా సరకులు తీసుకునేందుకు ప్రభుత్వం 'పోర్టబిలిటీ' విధానం అమలు చేస్తోంది. దీనికి వినియోగదారుల నుంచి ఆదరణ పెరుగుతోంది. ఉద్యోగ, ఉపాధిరీత్యా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఉమ్మడి జిల్లా పరిధిలో కరీంనగర్‌లో అధికంగా ఉండటంతో పోర్టబిలిటీ వినియోగంలో మొదటి స్థానంలో ఉంది. జగిత్యాలలో తక్కువ మంది ఈ సౌకర్యం వినియోగించుకుంటున్నారు. పెద్దపల్లి జిల్లాలో 2,37,984 కిలోలు, కరీంనగర్‌లో 6,28,850 కిలోలు, జగిత్యాలలో 63,675 కిలోలు, రాజన్న సిరిసిల్లలో 2,33,129 కిలోలను ప్రతి నెలా పోర్టబిలిటీ విధానంలో బియ్యం తీసుకుంటున్నారు. రాష్ట్రంలో దాదాపు మూడేళ్లుగా కొత్త రేషన్ కార్డుల మంజూరు కోసం అర్హులు నిరీక్షిస్తున్నారు. అప్పటి నుంచి మార్పులు, చేర్పులకు కూడా అవకాశం లేకుండా పోయింది. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ పంపిణీ చేయడం లేదు. ఆహారభద్రత కార్డులు లేకపోవడంతో నిరుపేదలు సంక్షేమ పథకాలకు దూరమయ్యారు. ఆరోగ్యశ్రీ సేవలు అందక ఆర్థికంగా నష్టపోతున్నారు. ఎట్టకేలకు కొత్త కార్డులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో 9,49,181 ఆహారభద్రత కార్డుల పరిధిలో దాదాపు 25 లక్షల మంది సభ్యులున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరోగ్యశ్రీలో ఉచిత వైద్య సేవలకు పొందేందుకు కొందరు ధనవంతులు, అనర్హులు కూడా రేషన్ కార్డులు పొందారు. గతంలో నిర్వహించిన అంతర్గత తనిఖీల్లో బోగస్ కార్డులు గుర్తించినప్పటికీ తొలగింపుపై సందిగ్ధం నెలకొంది.

# ఆరు నెలలుగా జీతాలు లేవు వేతనాల కోసం మెప్మా ఆర్పీల ఎదురుచూపులు

### - జీతాలు అందజేయాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అంధజేత

ఇబ్రహీంపట్నం, జనవరి 18 (తీన్మార్ న్యూస్): ఆరు నెలలుగా జీతభత్యాలు లేకపోవడంతో మెప్మా ఆర్పి లు గురువారం రోజు ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ కు జీతాలు అందజేయాలని వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, మున్సిపాలిటీల్లో వాటి అమలులో కీలకంగా వ్యవహరించే రిసోర్స్పుర్సన్స్ (మెప్మా ఆర్పీలు) ఆరు నెలలుగా జీతాల కోసం ఎదురు చూస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2023, మేలో చివరగా వీరికి వేతనాలు ఇచ్చారు. అక్టోబర్ లో ఆర్పీలకు సాలరీస్ పెంచుతున్నట్లు గవర్నమెంట్ ప్రకటించింది. 2023 జూన్ నుంచి పెంపు వర్తిస్తోందని చెప్పింది. పెరిగిన జీతాలు వస్తాయని ఆర్పీలు ఆశించారు. కానీ 6 నెలలుగా జీతాలు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. పెంచిన జీతాల మాటేమోగానీ జూన్ నుంచి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆర్పీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మహిళా సంఘాల ఏర్పాటులో కీలకపాత్ర**

మున్సిపల్ పరిధిలోని మహిళల స్వయం ఉపాధి, ఆర్థికాభివృద్ధిలో ఆర్పీలు కీలకపాత్ర పోషిస్తున్నారు. పది నుంచి 15 మంది సభ్యులతో ఒక మహిళా సంఘం, 15 నుంచి 20 సంఘాలతో ఒక సమాఖ్యను ఏర్పాటు చేయిస్తారు. వారితో పొదుపులు చేయించి స్వయం ఉపాధికి




ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేస్తున్న మెప్మా ఆర్పీలు

బ్యాంకుల ద్వారా లోన్లు ఇప్పిస్తారు. వీటితో పాటు ఫ్రై డే డ్రై డే, ఎన్నికల్లో బీఎల్వో విధులు సైతం నిర్వహిస్తున్నారు. దీనికి గాను ప్రభుత్వం రూ.4 వేలు గౌరవ వేతనం అందిస్తోంది. ఏడు నెలల కింద బీఆర్ఎస్సర్కార్ మరో రూ. 2వేలు పెంచి ఇస్తామని ప్రకటించింది ప్రజాపాలన గ్రామసభల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజల నుంచి అప్లికేషన్స్ స్వీకరించేందుకు ప్రజాపాలన, గ్రామసభలు నిర్వహించింది. ఎనిమిది రోజుల పాటు జరిగిన ఈ ప్రోగ్రామ్లో మున్సిపల్ పరిధిల్లో ఆర్పీలు కీలకంగా వ్యవహరించారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 వరకు ఎలాంటి రెమ్యూనరేషన్ లేకుండా విధులు నిర్వర్తించారు. ఇంటింటికెళ్లి ఆరుగ్యారంటీల అప్లికేషన్లు ఇవ్వడం, ఎలాంటి తప్పులు లేకుండా వాటిని ఫిల్చేసి ఇచ్చారు. దీంతో గ్రామసభలు విజయవంతమయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వమైనా పెండింగ్ లో ఉన్న వేతనాలను త్వరగా విడుదల చేయాలని ఆర్పీలు కోరుతున్నారు.

# అస్తవ్యస్తంగా తాగునీటి సరఫరా

## - పైపులు పగిలి పారుతున్న నీరు

పెద్దపల్లి: తాగునీటి వ్యవస్థను మెరుగుపరిచి, ఇంటింటికీ శుద్ధ జలాలు అందించేందుకు గత ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకం అస్తవ్యస్తంగా మారింది. నాసిరకంగా చేసిన పనులతో ఎక్కడికక్కడ పైపులు పగిలి నీరంతా వృథాగా పారుతోంది. జిల్లాకేంద్రంలో పైపుల లీకేజీ తీవ్రంగా ఉంది. భగీరథ పైపులైన్లు దెబ్బతిని తాగునీటిని ఇతర అవసరాలకు వాడుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం ఏటా తాగునీటి అవసరాలు తీర్చడానికి రూ.లక్షలు వెచ్చిస్తున్నా నిర్వహణపరమైన లోపాలతో తాగునీటి కష్టాలు తప్పడం లేదు. పెద్దపల్లి పురపాలికలో విలీనమైన గ్రామాల పరిస్థితి గతంతో పోలిస్తే మరింత దిగజారింది. పెద్దపల్లి పట్టణంలో ఏ వీధిలో చూసినా పైపుల లీకేజీలే కనిపిస్తున్నాయి. ప్రతి రోజూ ఎక్కడో ఓ చోట కొత్తగా సమస్య వెలుగుచూస్తోంది. నిత్యం రెండు చోట్ల మరమ్మతులు నిర్వహిస్తుండగా ప్రతి నెలా 50 వరకు అతుకులు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక్కో లీకేజీ మరమ్మతు కోసం రూ.1000 నుంచి రూ.2 వేల వరకు వెచ్చిస్తున్నారు. ఇలా కేవలం మరమ్మతుల కోసమే నెలకు రూ.లక్ష వరకు వ్యయమవుతోంది. పట్టణంలోని ప్రతి వీధిలోనూ ఇలాంటి లీకేజీల బెడద తీవ్రమైంది. ఫలితంగా నల్లాల ద్వారా మురుగు రావడం పరిపాటిగా మారింది. అభివృద్ధి పనుల నిర్వహణలో అధికారులు, గుత్తేదా రుల నిర్లక్ష్యం లీకేజీలకు కారణమవుతోంది. రాజీవ్ రహదారి విస్తరణ సమయంలో పైపులైన్‌ను రోడ్డు పక్కన వేయాల్సి ఉండగా అవేవీ పట్టించు కోలేదు. పాత పైప్‌లైన్ రోడ్డు దిగువకు వెళ్లడంతో భారీ వాహనాలు వచ్చిన పుడు రహదారి మధ్యలో లీకేజీలు



ఏర్పడుతున్నాయి. అయ్యప్ప ఆలయం నుంచి అమర్‌నగర్ వరకు రహదారి విస్తరించిన సమయంలోనూ పైప్‌లైన్‌లను రోడ్డు వెలుపలికి మార్చకపోవడంతో వాహనాల తాకిడికి పైపులు పగిలి లీకేజీలు ఏర్పడ్డాయి. వీటి మరమ్మతుకు కూడా మున్సిపల్ అధికారులు ప్రయత్నించడం లేదు. ఇక వేంకటేశ్వరాలయం నుంచి ఆస్పత్రికి వెళ్లే దారిలో భారీ వాహనాలను నిలిపి ఉంచడంతో ఈ ప్రాంతంలోని పైపులు సైతం ధ్వంసమవుతున్నాయి. ఇవే కాకుండా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు పైపులకు ప్రమాదకరంగా మారాయి. ప్రస్తుతం విస్తరణ పనులు జరుగుతున్న కమాన్‌రోడ్డులో పైప్‌లైన్లకు చేపడుతున్న మరమ్మతులు శాశ్వత పద్ధతిలో ఉండాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలో మిషన్ భగీరథ లైన్లను పూర్తి స్థాయిలో మున్సిపాలిటీకి అప్పగించలేదు.

# పంట వైవిధ్యం.. ఆదాయం అధికం!

ఖమ్మం :అంతర సేద్యం లేదా పంటమార్పిడి ద్వారా ఒక రైతు తన పొలంలో ఒకటి కంటే ఎక్కువ పంటలు పండించటమే పంట వైవిధ్యం. ఈ విధానం ద్వారా అధికాదాయం సముపార్జించవచ్చునని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రంలో పంటల వైవిధ్యంలో నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలు తొలి మూడు స్థానాల్లో నిలవగా ఆ తరువాత ఖమ్మం జిల్లా కొనసాగుతోంది. ఆయిల్‌పామ్ సాగులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండటం విశేషం. గతంలో రైతులు తమ పొలాల్లో వివిధ పంటలు, రకరకాల వంగడాలు సాగు చేసేవారు. కాలక్రమేణా ఒకే రకమైన పంటలను పండించటం మొదలుపెట్టారు. నేల ఆరోగ్యంలో పంటల వైవిధ్యం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దీనివల్ల భూసారం మెరుగుపడుతుంది. చీడపీడల ఉద్ధృతి తగ్గుతుంది.

# పీఎఫ్ అదాలత్' తో తక్షణ పరిష్కారం



మురళీనగర్: నిధి ఆప్ కే నిఖత్ (పీఎఫ్ అదాలత్) ద్వారా సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం కుదురుతుందని ఈపీఎఫ్ విశాఖ జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారి వి.రామకృష్ణ తెలిపారు. పీఎఫ్ ఖాతాదారులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బిర్లా కూడలి లక్ష్మీ హ్యుందయ్‌లో నిర్వహించిన పీఎఫ్ అదాలత్‌లో ఆయన మాట్లాడారు. ప్రతినెలా27న జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కార్యక్ర మాన్ని నిర్వహిస్తా మన్నారు.ఆరోజుసెలవు అయితే తర్వాత రోజు కార్యక్రమం నిర్వహిస్తా మన్నారు. ఇందులో ఖాతాదారులు పీఎఫ్ సంబం ధిత సమస్యలపై దరఖాస్తులు ఇవ్వవచ్చని చెప్పారు. వారం రోజుల ముందుగానే వేదిక వివరాలు తెలుపుతామని, విశాఖపట్నం రీజినల్ కార్యాలయం నోటీస్ బోర్డులో వివరాలు ప్రదర్శిస్తామని తెలిపారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబం ధించి 12 దరఖాస్తులు రాగా 11 సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిం చారు.సీనియర్ సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ టి.నాగేశ్వర రావు, సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ ఎస్.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. తదుపరి కార్యక్రమాన్ని జనవరి 27న నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

# కేంద్రం దిగి వచ్చే వరకు ఉద్యమం



సీతమ్మధార : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించే వరకు ఉద్యమం ఆగదని స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్. నర్సింగరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కొనసాగుతున్న దీక్షా శిబిరానికి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా డీఆర్ఎం ఆఫీస్ నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. జేఏసీ చైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైస్ చైర్మన్ మన్మథరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నర్సింగరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను జిందాల్‌కు కట్టబెట్టేందుకు రహస్య ఒప్పందం చేసుకుందన్నారు. బీజేపీ ఎంపీ జీవీఎల్ నర్సింహారావు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించడం లేదని ప్రకటించడాన్ని తప్పుబట్టారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆదినారాయణ, వెంకట సుబ్బయ్య, ఐఎన్‌టీయూసీ ప్రతినిధి నాగభూషణం, ఐఎఫ్‌టీయూ నాయకులు వెంకటేశ్వర్లు, సీఎఫ్‌టీయూఐకి చెందిన సురేష్‌బాబు, టీఎన్‌టీయూసీ ప్రతినిధి రామ్మోహన్‌రావు, ఐద్వా జిల్లా అధ్యక్షులు బి.పద్మ, పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి, బొడ్డు కల్యాణరావు, దొమ్మేటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నగరంలోని గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షలు 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కూర్మన్నపాలెం దీక్ష శిబిరం నుంచి పెద్ద ఎత్తున కార్మికులు భారీ బైక్ ర్యాలీగా వెళ్లి, సంఘీభావం తెలిపారు. పోరాట కమిటీ నాయకులు అయోధ్యరావ్ డి.ఆదినారాయణ నీరుకొండ రామచంద్రరావు, స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


# డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు పటిష్ట చర్యలు

విశాఖ: జిల్లాలో మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పోలీసుశాఖ తీసుకున్న చర్యల ఫలితంగా దాదాపు రెండేళ్లుగా కేసులు తగ్గుతూ వస్తున్నాయని కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం జిల్లా స్థాయి వార్షిక నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్‌తో పాటు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, డీసీపీలు కె.శ్రీనివాసరావు, పి.వెంకటరత్నం, కె.ఆనంద్ రెడ్డి, ఇతర రెవెన్యూ, జ్యుడీషియల్, పలు శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి కమిటీ సభ్యుల సూచనల మేరకు పోలీసు శాఖ తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాలపై చేపడుతున్న అవగాహన కార్యక్రమాలతో ప్రజలు, కళాశాల విద్యార్థుల్లో చైతన్యం వస్తోందన్నారు. వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ, పోలీసు శాఖల సహకారంతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రమాదాల సంఖ్య కూడా తగ్గుముఖం పట్టినట్లు చెప్పారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి నిఘాతో పాటు పటిష్ట చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. నగర పోలీసు అధికారులు మరింత సమర్థవంతంగా



పోలీసింగ్ చేయడానికి చేపట్టాల్సిన విధానాలను వివరించారు. ఈ ఏడాది కాలంలో నగరంలో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైట్కమ్‌లపై ఆయా అధికారులతో విశ్లేషించిన ఆయన ఉత్తమ పోలీసింగ్ కోసం వచ్చే సంవత్సరంలో తీసుకోవాల్సిన చర్యలను విశదీకరించారు. సమావేశంలో ఎస్ఈబీ అడిషనల్ ఎస్పీ బి.శ్రీనివాసరావు, డీటీసీ జి.సి.రాజారత్నం, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర రెడ్డి, ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాత్ రంజన్, డీఈవో కె.చంద్రకళ, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా



కదిరి: ప్రభుత్వం గుర్తించిన ప్రదేశాల్లో తప్ప మిగతాచోట్ల ఇసుక తరలింపును జగన్ సర్కార్ నిషేధించింది. వీటిని అడ్డుకునేందుకు ప్రత్యేకంగా స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరోను ఏర్పాటు చేసింది. ఇదంతా ఒకవైపే. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదువా అన్నచందంగా అధికార పార్టీ నాయకుల అండతో వాగును తోడేస్తూ ఇసుకను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు కొందరు ఇసుకాసురులు. కదిరి మండలం కొండమనాయునిపాళ్లెం వాగు నుంచి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. సెబ్ అధికారులు, పోలీసులు, నీటిపారుదలశాఖ అధికారులు అడపాదడపా అక్రమార్కులపై కేసులు పెడుతున్నా.. పూర్తిగా ఆపలేకపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పదులసంఖ్యలో కూలీలను పెట్టుకుని పట్టపగలే వాగునుంచి ఇసుకను తోడేస్తూ పక్కన నిల్వ ఉంచుతున్నారు. రాత్రివేళల్లో ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తూ కాసులు పిండుకుంటున్నారు. సామాన్యుడు ఇల్లు కట్టుకుందామంటే ఇసుక అందని ద్రాక్షగా మారింది. అదే అధికార పార్టీ నాయకులకు చాలినంత ఇసుక దొరుకుతోంది. యథేచ్ఛగా తోడుకుని అధిక ధరలకు విక్రయిస్తున్నా.. అడ్డుకునే నాథులే కనిపించడం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. వాగు రూపు కోల్పోయేలా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని నీటిపారుదలశాఖ ఏఈ మహేశ్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న వారిపై సెబ్ అధికారులతో పాటు కదిరి గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేస్తామని వివరించారు.

# ఉపాధి అందనంత తీరాలకు..

బాపట్ల, :సహజసిద్ధంగా ఉన్న 74 కి.మీ. పొడవైన తీర ప్రాంతం జిల్లాకు గొప్ప సహజ వనరు. పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నా నిధుల కేటాయింపు ఊసే లేదు. జిల్లా అభివృద్ధిలో కీలకమైన పర్యాటక రంగానికి ప్రభుత్వం నుంచి తగిన చేయూత లేక గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి. పర్యాటక శాఖ మంత్రి రోజా ఈ ప్రాంతంలో పర్యటించి కొత్త ప్రాజెక్టులు చేపడతామని ప్రకటించి 11 నెలలు కావొస్తున్నా, ఇప్పటి వరకు పనులు మొదలైంది లేదు. మౌలిక వసతుల కల్పనపై ఏ మాత్రం దృష్టి పెట్టలేదు.పారిశ్రామికంగా జిల్లా ఎంతో వెనుకబడి ఉందనే చెప్పాలి. ఉపాధి కల్పనలో పర్యాటక రంగం కీలకపాత్ర పోషించడానికి గొప్ప అవకాశాలు ఉన్నాయి. సూర్యలంకలో సహజ సిద్ధమైన బీచ్ తెలుగు రాష్ట్రాల్లో పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. తెలంగాణా రాజధాని హైదరాబాద్ నుంచి వారాంతం, పర్వదినాల్లో వేల మంది పర్యాటకులు తరలివస్తున్నారు. బాపట్ల నియోజకవర్గంలో కొత్త ఓడరేవు, అడవిపల్లెపాలెం, చీరాల నియోజకవర్గంలో వాడరేవు, రామాపురం బీచ్‌లలో పర్యాటకుల సందడి పెరిగింది. ప్రైవేటు రిసార్టులు నూతన సంవత్సరం, పండగలు, వారాంతంలో కిటకిటలాడుతున్నాయి. పర్యాటకుల రద్దీకి తగినట్లుగా మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలమైంది. వారాంతంలో గదులు దొరక్క పర్యాటకులకు అవస్థలు తప్పడం లేదు. సూర్యలంక బీచ్ సమీపంలోని ప్రభుత్వ భూముల్లో రిసార్టులు నిర్మిస్తే పర్యాటకుల నుంచి గొప్ప ఆదరణ లభించి పర్యాటక శాఖకు భారీగా ఆదాయం వచ్చేది. పర్యాటక శాఖకు ప్రభుత్వం నిధులు కేటాయించలేదు. రూ.వంద కోట్లు కేటాయించి నిర్మించి ఉంటే రెండేళ్ల లోగానే పెట్టుబడి తిరిగి వచ్చేది. ప్రస్తుతం ఉన్న రిసార్ట్స్ ద్వారా ఆదాయం బాగా లభిస్తోంది. దిండి, లంకెవానిదిబ్బ ప్రాంతాల్లో అందమైన మడ అడవులు ఉన్నాయి. ఈ ప్రాంతంతో పాటు సూర్యలంక, పొగురు తీరాన్ని సందర్శించేలా ఆదర్శనగర్, దిండి, లంకెవానిదిబ్బ వద్ద పడవల్లో విహారం ప్రాజెక్టులు చేపట్టాలని ప్రతిపాదనలు ఉన్నా కార్యరూపం దాల్చలేదు. మౌలిక వసతులు కల్పించి సామాన్య, మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో ఉండేలా కొత్త ప్రాజెక్టులు నిర్మించి ఉంటే పర్యాటకుల సంఖ్య, వచ్చే ఆదాయం రెట్టింపు అయ్యేది. స్థానికంగా వేల మందికి ఉపాధి లభించేది. పర్యాటక రంగం తీర ప్రాంత అభివృద్ధిలో కీలకపాత్ర పోషించేది. సూర్యలంక బీచ్ వద్ద 22 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. మూడు, నాలుగు నక్షత్రాల హోటల్, రిసార్టులు నిర్మిస్తామని పర్యాటకశాఖ మంత్రులు హామీ ఇచ్చినా గత నాలుగున్నరేళ్లలో కార్యరూపం దాల్చలేదు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పర్యాటక ప్రాజెక్టులు నిర్మిస్తామని గతేడాది ఫిబ్రవరిలో సూర్యలంకలో పర్యటించిన పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజా ప్రకటించారు. మరో నెల గడిస్తే ఏడాది పూర్తవుతుంది. ఈ ఏడాది ఒక్క కొత్త ప్రాజెక్టు రాలేదు. శంకుస్థాపన,

# ఆకతాయిలు.. మత్తులో దాడులు

అనంత :అనంతలో ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. మద్యం మత్తులో రాత్రివేళ రోడ్లపై సంచరిస్తూ ప్రజా జీవనానికి ఇబ్బందులు కల్గిస్తున్నారు. శివారు, మారుమూల కాలనీల్లో వాహనాల్లో ఒంటరిగా వెళ్లే వారిపైనా దాడులకు పాల్పడుతున్నారు. రాత్రివేళ ఒంటరిగా సంచరించడానికి జనం భయపడుతున్నారు. ఇటీవల జిల్లాలో చోటుచేసుకున్న ఘటనలు ఆందోళన కల్గిస్తున్నాయి. అనంతలో యువకులు మద్యం, గంజాయికి అలవాటు పడుతున్నారు. చిన్నవయసులోనే మత్తుకు బానిసలవుతు న్నారు. ప్రధానంగా రాత్రివేళ మద్యం, గంజాయి సేవించి కాలనీ వీధుల్లో విచ్చలవిడిగా తిరుగుతూ, దుర్భాషలాడుతూ స్థానికులకు ప్రశాంతత లేకుండా చేస్తున్నారు. ఐదు నెలల క్రితం పాతూరు బోయవీధిలో అర్ధరాత్రి ఓ యువకుడు గంజాయి మత్తులో సంచరిస్తూ అటుగా వెళ్లేవారిని అసభ్య పదజాలంతో విసిగించాడు. అదే సమయంలో మద్యం తాగిన వ్యక్తి దారి తప్పి బోయవీధిలోకి వెళ్లాడు. అక్కడే సంచరిస్తున్న యువకుడు అటకాయించి గొడవకు దిగాడు. మత్తులో ఇరువురూ దూషించుకున్నారు. విచక్షణ కోల్పోయిన యువకుడు పగులగొట్టిన బీరు బాటిల్‌తో పొడిచి చంపేశాడు. మండల కేంద్రాల్లో సైతం మత్తులో ఆకతాయిలు వీరంగం చేస్తున్నారు. మద్యం బారిన పడిన కొందరు మైనర్లు దొంగచాటుగా కొనుగోలు చేస్తున్నారు. గ్రామ, కాలనీ శివారులో చేరి గుంపులుగా చేరి మద్యం తాగుతున్నారు. బహిరంగ ప్రదేశాలు, పొలాల్లో మద్యం సీసాలను పగులగొడుతున్నారు. మత్తులో రోడ్లపై ప్రయాణించే వారిపై గొడవలకు దిగి దాడులు చేస్తున్నారు. నాలుగు రోజుల క్రితం ఆత్మకూరు మండల కేంద్రానికి



సమీపంలోని సింగనగుట్ట వద్ద మందుబాబులు కళ్యాణదుర్గం నుంచి అనంతపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సుపై రాళ్లు రువ్వారు. బస్సు అద్దాలు పూర్తిగా ధ్వంసం కాగా, ఇద్దరికి గాయాలయ్యాయి. ఇలాంటి వికృత చేష్టల ధోరణి నెమ్మదిగా గ్రామాలకూ పాకుతోంది. కొందరు ఆకతాయిలు గుంపులుగా ఏర్పడి వీధుల్లో సంచరిస్తూ ఇళ్ల ముందు నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలు, కార్లపైన దాడి చేసి ధ్వంసం చేస్తున్నారు. వాహనాలనూ చోరీ చేస్తున్నారు. మూడు రోజుల క్రితం నగరంలోని ఆదర్శకాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకుడి ఇంటి ముందు నిలిపి ఉంచిన స్కార్పియో వాహనంపై గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లతో దాడి చేశారు. జీపు టైర్లను చోరీ చేయడానికి వచ్చి గుర్తించారనే కారణంతో దాడికి పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు.

# అంగన్‌వాడీలపై వివక్ష ఎందుకు?

## తెదేపా జిల్లా అధ్యక్షుడు కాలవ



అనంతపురం 'తమ ప్రభుత్వ హయాంలో రెండు దఫాలు వేతనం పెంచాం.వైకాపా ప్రభుత్వం కేవలం రూ.వెయ్యి మాత్రమే పెంచింది. ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదు. అంగన్‌వాడీల పట్ల జగన్ వివక్ష చూపిస్తున్నారు. ఇలాంటి దుర్మార్గ ప్రభుత్వానికి రాజకీయ సమాధి కట్టాల్సిన అవసరం ఉంది' అని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా అనంత కలెక్టరేట్ ముందు చేస్తున్న నిరవధిక సమ్మె 17వ రోజుకు చేరింది. వీరి నిరసనకు కాలవ మద్దతు తెలిపారు. ఆ తర్వాత మాట్లాడుతూ.. తెలంగాణ సర్కారు కంటే రూ.వెయ్యి అదనంగా వేతనం పెంచుతామంటూ ఎన్నికలకు ముందు జగన్ ఆర్భాటంగా ప్రకటించారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం రూ.వెయ్యి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొన్నారన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.4 వేలు ఉన్న వేతనాన్ని రెండు దఫాల్లో రూ.10,500 పెంచిందని గుర్తు చేశారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీల ప్రయోజనాలకు తగిన చొరవ, చర్య తీసుకుంటామని అన్నారు. వారి సమస్యలపై పార్టీలో చర్చించి మేలైన నిర్ణయం తీసుకుంటామని కాలవ శ్రీనివాసులు అన్నారు. నిరసనలో టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీనరసింహులు, ఐద్వా సావిత్రి, సీఐటీయూ నగర కార్యదర్శి ముర్తజావలి, అంగన్‌వాడీల సంఘం నాయకులు జమున, లక్ష్మీనరసమ్మ, నక్షత్ర, భారతి, అరుణ, రుక్మిణి, పాల్గొన్నారు. కలెక్టరేట్ నిరసన శిబిరం వద్దే అంగన్‌వాడీలు వినూత్న నిరసన చేపట్టారు. ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం.ఆంధ్ర కార్యక్రమానికి పేరడీగా.'ఆడుదాం.. అంగన్‌వాడీ అక్కాచెల్లెమ్మలు' అంటూ కబడ్డీ ఆడారు. కూతగా తమ సమస్యలనే ఎంచుకున్నారు. ఓ అరగంటపాటు ఈ నిరసన ప్రక్రియ సాగింది.

# సమయానికి రారు.. సేవలు అందించరు

గుంతకల్లు :గుంతకల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సకాలంలో వైద్య సేవలు అందడం లేదు. వంద పడకల సామర్థ్యంతో నిర్మించిన ఈ ఆసుపత్రికి గుంతకల్లు మండలం నుంచే కాక కర్నూలుజిల్లా చిప్పగిరి, మద్దికెర మండలాల నుంచి రోగులు వైద్యం కోసం వస్తుంటారు. జ్వరం, చిన్న చిన్న వ్యాధులతో వస్తున్న రోగులను వైద్యులు, సిబ్బంది ఇతర ప్రాంతాలకు రెఫర్ చేస్తున్నారు. వైద్యుల తీరుపై రోగులు, వారి సహాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గుంతకల్లు పట్టణానికి చెందిన రంగన్న(50) ఈ నెల 24న గుండెలో నొప్పి రావడంతో నడుచుకుంటూ వెళ్లి ఏరియా ఆసుపత్రిలో చేరారు. ఆ సమయంలో డ్యూటీ డాక్టర్ లేరు. నర్సు మాత్రమే ఉండటంతో వైద్యం అందించారు. మరో డాక్టర్ వచ్చి వైద్యం అందించే లోపు అతడు మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. సకాలంలో వైద్యసేవలు అందక ప్రాణాలు పోతున్నాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో తాగునీటి సౌకర్యం లేదు. మొత్తం రెండు సింటెక్స్ ట్యాంకులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అవి నిరుపయోగంగా మారాయి. ఫలితంగా రోగుల బంధువులు బయట కొనుగోలు చేసి తెస్తున్నారు. పాత ఆసుపత్రి భవనంలో మూడు వార్డులు ఉండగా కిటికీలకు డోర్లు సరిగా లేకపోవడంతో దోమలు బెడద విపరీతంగా



ఉందని రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. గుంతకల్లు పట్టణంలోని రామిరెడ్డి కాలనీకి చెందిన షహనాబేగం ఈ నెల 23వ తేదీన పురిటి నొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు ప్రసవం కోసం ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆ సమయంలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది అనంతపురం వెళ్లాలని రెఫర్ చేశారు. ఆమెను అంబులెన్సులో తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవం జరిగింది. తల్లీబిడ్డను అంబులెన్స్ సిబ్బంది ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు.

# ఇకపై 8 వేల మందికి నిత్యాన్నదానం



కాణిపాకం:శ్రీ వరసిద్ధి వినాయకస్వామి భక్తులకు నిత్యం 2,500 మందికి అందిస్తున్న అన్నదానం సంఖ్య ఎనిమిది వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని, ఇందుకు దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారని ఆలయ పాలకమండలి ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి తెలిపారు. పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో పాలకమండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నదానం చేసేందుకు అధునాతన వసతులు కల్పించి మరో రెండు నెలల్లో భక్తులకు అందుబాటులో తెస్తామన్నారు. ఆంగ్ల సంవత్సరాదిన భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక సమయంలోనే ప్రముఖులు స్వామివారిని దర్శించుకోవాలన్నారు. లడ్డూ పోటు, 100 గదుల నిర్మాణం పనులు పూర్తయ్యాయని, జనవరిలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈఈ వెంకటనారాయణ, ఏఈవోలు రవీంద్రబాబు, ఎస్వీ కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, హరిమాధవరెడ్డి, ధనుంజయ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. 2017లో దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఆలయంలో ఆంగ్ల సంవత్సరాది వేడుకలు రద్దు చేశామని పాలక మండలి ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈవో ఎ.వెంకటేశు తెలిపారు. ఉచిత ప్రసాదం పంపిణీకి ఈ నెల 30న ఈవో కార్యాలయంలో ముందస్తు అనుమతులు తీసుకోవాలని వారు కోరారు.

# తిరుపతిలో నలుగురికి కొవిడ్

తిరుపతి :తిరుపతిలో నలుగురికి కొవిడ్ బయటపడింది. ర్యాపిడ్ పరీక్షల్లో గుర్తించిన నలుగురి స్వాబ్‌ను ఆర్టీపీసీఆర్ పరీక్షల నిమిత్తం స్విమ్స్‌కు పంపారు. ఇద్దరు రుయా కొవిడ్ వార్డులో చికిత్స పొందుతుండగా.. మరో ఇద్దరు ఇంటివద్దనే ఐసోలేషన్‌లో ఉన్నారు. రుయాలోని బాధితులకు అందుతున్న సేవలను డీఎంహెచ్‌వో యు.శ్రీహరి, రుయా సూపరింటెండెంట్ రవిప్రభు, అసిస్టెంట్ ఆర్ఎంవోలు హరికృష్ణ, రవికుమార్ గురువారం పరిశీలించారు. రుయా ఎంఎం వార్డులో చికిత్స పొందుతున్న వ్యక్తి (45)కి కొవిడ్ అనుమానిత లక్షణాలను గుర్తించి ర్యాపిడ్ కిట్లతో పరీక్షించగా.. పాజిటివ్ రావడంతో ఐడీహెచ్‌లోని కొవిడ్ వార్డుకు మార్చారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే అతను వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. అనంతపురం జిల్లాకు చెందిన దంపతులు కొన్నేళ్లుగా బెంగళూరులో ఉంటూ.. ఇటీవల తిరుమలలో లగేజీలు మోస్తూ జీవిస్తున్నారు. మహిళ (50)కు కొవిడ్ లక్షణాలు ఉండటంతో గురువారం రుయాకు వచ్చారు. ఈమెకు ర్యాపిడ్ పరీక్షలో పాజిటివ్ రావడంతో ఐడీహెచ్ వార్డుకు పంపారు. అనుమానిత లక్షణాలతో నగరానికి చెందిన ఇద్దరు దంపతులు రుయా ట్రయేజ్‌లో ర్యాపిడ్ పరీక్ష చేసుకోగా నిర్ధారణ అయ్యింది. ఇంట్లో ఐసోలేషన్‌లో ఉంటామని చెప్పి మందులు తీసుకుని వెళ్లారు. జిల్లాలోని బోధనాస్పత్రులు, ఏరియా ఆస్పత్రుల్లో ఆర్టీపీసీఆర్ పరీక్షల నిమిత్తం స్వాబ్ సేకరణ కేంద్రాలు త్వరలో ప్రారంభించనున్నట్లు డీఎంహెచ్‌వో యు.శ్రీహరి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ర్యాపిడ్ కిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. పరిస్థితులను బట్టి పీహెచ్‌సీలు, ప్రైవేటు పరీక్ష కేంద్రాలకు పరీక్షలకు అనుమతులు ఇస్తామని చెప్పారు.

### చలికాలం ఖాళీ కడుపుతో గోరు వెచ్చని

# నీరు తాగితే.. రోగాలన్నీ పరార్!

గతంలో కరోనా మహమ్మారి వచ్చిన తర్వాత నుంచి రాష్ట్రమంతా అతలాకుతలం అయింది. చాలా మంది ఆరోగ్య విషయంలో పలు రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే ఇప్పుడు మరోసారి కరోనా కేసులు తెలుగు రాష్ట్రాల్లో భారీగానే పెరుగుతున్నాయి. సంక్రాంతి రాబోతుండటంతో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. దీంతో చిన్నా పెద్ద జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే ఉదయం గోరు వెచ్చని నీరు తాగడం మంచిదని వైద్యులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు తాగడం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. గోరు వెచ్చని నీటిని ఉదయం పూట తాగితే ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. అలాగే మలబద్ధకం సమస్య దరిచేరదు. ఉదయం లేవగానే గోరువెచ్చని



నీటిని తాగితే అధిక బరువు నుంచి బయటపడవచ్చు. కొలెస్ట్రాల్ తగ్గడంతో పాటు, పొట్ట కూడా తగ్గుతుంది. పరగడుపున గోరు వెచ్చని నీటిని తీసుకోవడం వల్ల ముక్కు దిబ్బడకు చెక్ పెట్టవచ్చు.

### భారీగా పెరిగిన బంగారం ధర..

# తులం ఎంతకు చేరిందో తెలుసా?

బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ధర తగ్గుతుందనుకునే లోపే ఇంకా పైపైకి ఎగబాకుతున్నాయి. మరోసారి భారీగా పెరిగిన బంగారం ధరలు.. జీవన కాల గరిష్టాల్ని నమోదు చేశాయి. బంగారం ధరలు వరుసగా రెండో రోజు పెరిగాయి. దేశీయ మార్కెట్లో 22 క్యారెట్ల బంగారం రేటు రూ. 200 ఎగబాకగా.. ఏకంగా రూ. 58 వేల మార్కు దాటేసింది. స్వచ్ఛమైన బంగారం ధర 24 క్యారెట్లపై రూ. 260 పెరిగి ప్రస్తుతం రూ. 63,490 వద్ద ఆల్ టైమ్ గరిష్టాన్ని తాకింది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం%ొా% ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 58,350లుగా ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 63,640గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 58,750లు ఉండగా.. 24 క్యారెట్ల పసిడి ధర రూ. 64,090గా నమోదైంది. ముంబై, బెంగళూరు, కేరళ, హైదరాబాద్, వరంగల్, విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 58,200 ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ. 63,490గా కొనసాగుతోంది. బంగారం ధర పెరిగితే. వెండి



ధర మాత్రం తగ్గింది. దేశీయ మార్కెట్‌లో కిలో వెండిపై రూ. 500 తగ్గి.. రూ. 79,000లుగా ఉంది. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, పుణెలో కిలో వెండి ధర రూ. 79,000గా ఉంది. బెంగళూరులో 77,000గా ఉంది. ఇక చెన్నై, కేరళ, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ. 80,500 వద్ద కొనసాగుతోంది.

# మౌలికంలో అగ్రస్థానమే అదానీ లక్ష్యం



దిల్లీ: దేశీయ మౌలిక రంగంలో అగ్ర స్థానంలో కొనసాగాలనే లక్ష్యాన్ని అదానీ గ్రూప్ నిర్దేశించుకుంది. ఇందుకోసం వచ్చే పదేళ్లలో మూలధన వ్యయం కింద రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టాలని భావిస్తున్నట్లు గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ తెలిపారు. ఈ పెట్టుబడులకు సంబంధించిన కొన్ని వివరాలను ఇటీవల తెలిపారు. దేశంలో అతి పెద్ద మౌలిక సదుపాయాల సంస్థగా తన స్థానాన్ని నిలబెట్టుకునేందుకు వచ్చే పదేళ్లలో రూ.7 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టబోతున్నట్లు అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ స్టాక్ ఎక్స్ఛేంజీలకూ సమాచారం అందించింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఇప్పటికే గనులు, విమానాశ్రయాలు, రక్షణ, ఏరోస్పేస్, సౌర శక్తి పరికరాల తయారీ, రహదారులు, మెట్రో, రైలు, డేటా కేంద్రాలు, వనరుల నిర్వహణలో కొత్త వ్యాపారాలను అభివృద్ధి చేస్తోంది. నౌకాశ్రయాల (పోర్టుల) వ్యాపారం బాగా నడుస్తోంది. 'కర్బన తటస్థ నౌకాశ్రయ కార్యకలాపాలతో 2025 నాటికి జాతీయ స్థాయిలో ఒక ప్రమాణాన్ని నెలకొల్పాలనుకుంటున్నాం. అలాగే 2040కి నికర శూన్య ఉద్గార స్థితికి చేరేందుకు సిద్ధమవుతున్నాం. వాతావరణ హిత పరివర్తన కోసం అన్ని క్రేన్లను విద్యుదీకరించడం, డీజిల్ ఆధారిత అంతర్గత రవాణా వాహనాల నుంచి బ్యాటరీ ఆధారిత వాహనాలకు మారడం, 1000 మెగావాట్ల క్యాప్టివ్ పునరుత్పాదక సామర్థ్యాన్ని అదనంగా నెలకొల్పడం వంటివి మా ప్రణాళికలో భాగమ'ని అదానీ వివరించారు. తూర్పు, పశ్చిమ తీరాల్లో ఓడరేవులు కలిగిన అతి పెద్ద సముద్ర నౌకాశ్రయ ఆపరేటర్‌గా అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్ (ఏపీఎస్ఈజెడ్) కొనసాగుతోంది. 2024-25 నాటికి 5000 హెక్టార్లలో మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని రక్షించాలనే లక్ష్యంతో సంస్థ ఉంది. గుజరాత్‌లోని కచ్‌లో ప్రపంచంలోనే అతి పెద్ద హరిత ఇంధన పార్కును నిర్మిస్తున్నట్లు వివరించారు. రాన్ ఎడారిలో 726 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ స్మారక ప్రాజెక్టు అంతరిక్షం కూడా కనిపిస్తుందని అదానీ తెలిపారు. 2 కోట్ల ఇళ్లకు విద్యుత్ అందించేలా 30 గిగావాట్లను ఇక్కడ ఉత్పత్తి చేయనున్నామని పేర్కొన్నారు. ఇక్కడి నుంచి 150 కి.మీ. దూరంలో ముంద్రాలో సౌర, పవన విద్యుత్ కోసం ప్రపంచంలోనే అత్యంత విస్తృతమైన, సమగ్రమైన పునరుత్పాదక ఇంధన తయారీ పర్యావరణ వ్యవస్థల్లో ఒక దానిని సృష్టిస్తున్నామని అదానీ వివరించారు.

### 2024లో ఈవీలదే జోరు..

# పరిశ్రమ వర్గాల అంచనా



దిల్లీ: ఈ ఏడాది వాహన రంగంలో రికార్డు స్థాయి విక్రయాలు నమోదయ్యాయి. అయితే, కొత్త సంవత్సరంలో అమ్మకాలు తగ్గొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు విద్యుత్ వాహనాలు సహా ఇతర స్వచ్ఛ ఇంధన ఆధారిత వాహనాలను స్వీకరించడానికి వినియోగదారులు సిద్ధమవుతున్నారు. ప్రయాణికుల వాహన విక్రయాలు ఈ ఏడాది ముగిసే నాటికి 40 లక్షల యూనిట్లు దాటేస్తాయని అంచనా. జనవరి నుంచి ధరలు పెరుగుతుండడం సహా సంవత్సరాంతపు ఆఫర్లతో డిసెంబర్ చివర్లో అమ్మకాలు గణనీయంగా పుంజుకునే అవకాశాలున్నాయి. అయితే, వచ్చే ఏడాది విక్రయాల వృద్ధి కాస్త మందగిస్తుందని మారుతీ సుజుకీ ఛైర్మన్ ఆర్‌సీ.భార్గవ అంచనా వేశారు. ఈ తరుణంలో వాహన పరిశ్రమలో వేగవంతమైన వృద్ధి కోసం చిన్న కార్ల విభాగాన్ని పునరుద్ధరిం చడం చాలా అవసరమన్నారు. ప్రయాణికుల వాహన విభాగంలో ఎంట్రీ లెవెల్ కార్ల వాటా 2018-19లో 14 శాతంగా ఉండేది. ఈ ఏడాది ఏప్రిల్-అక్టోబర్ నాటికి అది 4 శాతానికి తగ్గింది. వచ్చే ఏడాది విద్యుత్ వాహన విక్రయాలు పుంజుకుంటాయని భార్గవ అంచనా వేశారు. అయితే, తటస్థ కర్బన ఉద్గార లక్ష్యాన్ని సాధించే దిశగా ఇతర హరిత సాంకేతికతలపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. దాదాపు అన్ని విభాగాల్లో ఈవీల వాటా పెరుగుతుందని సియామ్ డైరెక్టర్ జనరల్ రాజేశ్ మేనన్ తెలిపారు. మొత్తంగా 2024లో వాహన విక్రయాల ఔట్‌లుక్ సానుకూలంగా ఉందని పేర్కొన్నారు. మరోవైపు ప్రస్తుతం అమల్లో ఉన్న ఫేమ్ స్కీమ్2024 మార్చిలో ముగియనుండగా.. ప్రభుత్వం మరోకొత్త పథకంతో ముందుకు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పుడే వినియోగదారులకు అందుబాటు ధరల్లో ఈవీలు లభిస్తాయన్నారు. 'ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్' అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ఆటోమొబైల్ రంగం స్థిరమైన వృద్ధికి సిద్ధంగా ఉందని అంచనా వేశారు. ప్రయాణికుల వాహన విభాగంలో తక్కువ వృద్ధి నమోదవుతుందన్నారు. ద్విచక్ర వాహనాల్లో అత్యధిక వృద్ధిని అంచనా వేశారు. మరోవైపు ఎస్‌యూవీలకు వచ్చే ఏడాది మరింత గిరాకీ ఉంటుందని హ్యుందాయ్ మోటార్ ఇండియా సీఓఓ తరుణ్ గార్గ్ తెలిపారు. ప్రస్తుతం 49 శాతంగా ఉన్న వీటి వాటా వచ్చే ఏడాదికి 50 శాతం మించిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# లాకరు.. తాకనైనా తాకరు!

దిల్లీ: లాకర్ అద్దెలను బ్యాంకులు అధికంగా పెంచుతుండటం, బాధ్యతలు-హక్కులను వివరిస్తూ రూపొందించిన లాకర్ ఒప్పందాలను కొత్తగా చేసుకోవాల్సి రావడం, కేవైసీ(మీ ఖాతాదారు గురించి తెలుసుకోండి) వివరాలు మళ్లీ సమర్పించాల్సి వస్తుండటం వల్ల 56 శాతం మంది వినియోగదార్లు బ్యాంకుల్లో తమ లాకర్లను మూసివేసే ఉద్దేశంలో ఉన్నట్లు లోకల్ సర్కిల్స్ సర్వేలో తేలింది. బ్యాంకు లాకర్ రెన్యువల్ చేసుకునేందుకు ఈనెల 31 గడువు తేదీగా నిర్ణయించిన నేపథ్యంలో, లోకల్ సర్కిల్స్ ఈ సర్వే నిర్వహించింది. 218 జిల్లాల్లోని సుమారు 23,000 మంది నుంచి అభిప్రాయాలు సేకరించి, నివేదిక రూపొందించింది. దీని ప్రకారం.. మూడింట ఒక వంతు మందికి పైగా ఖాతాదార్లు బ్యాంకు లాకర్లను సరెండర్ చేశారు. సుమారు 36 శాతం మంది గత మూడేళ్లలో లాకర్లను మూసివేశారు. కేవలం 16 శాతం మంది మాత్రమే లాకర్ సేవల కోసం అధిక ఛార్జీలను చెల్లించడంతో పాటు కేవైసీ నిబంధనలు పాటిస్తున్నారు. వీళ్లు కూడా చిన్న లాకర్లకు మారేందుకు యోచిస్తున్నారని సర్వే తెలిపింది. బ్యాంకులకు ఆర్‌బీఐ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం.. సవరించిన లాకర్ ఒప్పందాలపై సంతకాలు చేసి బ్యాంకు శాఖల్లో 2023 డిసెంబరు 31లోగా ఖాతాదార్లు సమర్పించాల్సి ఉంటుంది. ఈ కొత్త ఒప్పందంలో లాకర్లలో ఉంచే వస్తువులు, దస్త్రాలు తదితర వాటి విషయంలో బ్యాంకుల బాధ్యత, భద్రపరచడాన్ని పునర్‌నిర్వచించారు. ప్రత్యేక హక్కులను, విధులను, లాకర్ అద్దె వివరాలను నిర్దేశించారు. బ్యాంకులను అద్దెకు ఇచ్చే సంస్థలుగా, వినియోగదార్లను అద్దెదార్లుగా వ్యవహరిస్తారు. నిర్లక్ష్యం కారణంగా లాకర్లలో వస్తువులను, దస్త్రాలను పోగొడితే వార్షిక అద్దెపై 100 రెట్ల వరకు పరిహారాన్ని ఖాతాదార్లకు






బ్యాంకులు చెల్లించాల్సి ఉంటుంది. లాకర్లలో ఆభరణాలు, దస్త్రాలు మాత్రమే ఉంచేలా కొత్త నిబంధనలు విధించారు. నిషేధించిన, ప్రమాదకర వస్తువులు ఉంచేందుకు అనుమతి లేదు. లోకల్ సర్కిల్స్ సర్వే ప్రకారం.. కొంత మంది లాకర్ల వినియోగదార్లు నిర్దేశిత గడువులోగా కొత్త ఒప్పందంపై సంతకాలు చేయకపోవచ్చని తెలుస్తోంది. వీరిలో ప్రవాస భారతీయులు ప్రధానంగా ఉండొచ్చు. ఆన్‌లైన్‌లో సంతకాలు చేసేందుకు అవకాశం ఇవ్వాలని వీళ్లు అడుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే భద్రతపై భరోసా, బాధ్యతల నిర్వచనంలో స్పష్టత ఇచ్చినప్పటికీ లాకర్లకు వార్షిక అద్దెలను గణనీయ స్థాయిలో పెంచడం వల్ల 'లాకర్లను గత మూడేళ్లలో సరెండర్ చేసినట్లు లేదా సమీప భవిష్యత్తులో సరెండర్ చేసే ఉద్దేశంలో ఉన్నట్లు' 56 శాతం మంది పేర్కొన్నారు. సమంజస రీతిలో లాకర్ల అద్దెలు ఉండేలా చూడాల్సిన బాధ్యత బ్యాంకులపై ఉందనే అభిప్రాయం కూడా వారి నుంచి వ్యక్తం అవుతోంది.

### ట్యాక్స్‌ను ఆదా చేయాలనుకుంటున్నారా?

# ఇదే మంచి ఆప్షన్

అన్ని సాధనాల్లోకి ఈక్విటీలు దీర్ఘకాలంలో మెరుగైన రాబడులు ఇస్తాయని గణాంకాలు చెబుతున్నాయి. ఒకవైపు మెరుగైన రాబడి, మరోవైపు పన్ను ఆదాకు వీలు కల్పించేవి ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ (ఈఎల్ఎస్ఎస్) పథకాలు. సెక్షన్ 80సీ పరిధిలో ఆర్థిక సంవత్సరంలో రూ.1.5 లక్షల పెట్టుబడిపై పన్ను మినహాయింపు ప్రయోజనం పొందాలనుకునే వారు వీటిల్లో ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. దీర్ఘకాలంలో స్థిరమైన రాబడులను వీటి నుంచి ఆశించొచ్చు. ఇందులో పెట్టుబడులకు మూడేళ్ల లాకిన్ పీరియడ్ ఉంటుందని మాత్రం గుర్తుంచుకోవాలి. పన్ను ఆదా కోరుకునే వారు, రిస్క్ తీసుకోగల సామర్థ్యం ఉన్న వారికి ఇవి అనుకూలం. ఈ విభాగంలో టాటా ఇండియా ట్యాక్స్ సేవింగ్స్ పథకం మంచి పనితీరు చూపిస్తోంది. గడిచిన ఏడాది కాలంలో ఈ పథకంలో పెట్టుబడులపై 22 శాతానికి పైగా రాబడులు కనిపిస్తున్నాయి. మూడేళ్ల కాలంలో చూస్తే ఈ పథకంలో సగటు వార్షిక రాబడులు 20.52 శాతంగా ఉన్నాయి. ఐదేళ్ల కాలంలో వార్షిక రాబడులు 16.59 శాతం, ఏడేళ్లలో ఏటా 16.47 శాతం, పదేళ్లలో 17.33 శాతం చొప్పున వార్షిక రాబడులను ఈ పథకం తెచ్చి పెట్టింది. దీర్ఘకాలంలో ఈ పథకం అందించిన రాబడులు ఈఎల్ఎస్ఎస్ విభాగం సగటు కంటే మెరుగ్గా ఉండడం గమనార్హం. ఈ పథకం డైవర్సిఫైడ్ విధానంలో వివిధ రంగాలకు చెందిన స్టాక్స్‌ను ఎంచుకుంటుంది. మార్కెట్ ర్యాలీల్లో లాభాలను స్వీకరిస్తుంటుంది. మార్కెట్లు అస్థిరంగా మారితే సురక్షిత విధానంలోకి మారిపోతుంది. ఈ పథకం నిర్వహణలో ప్రస్తుతం రూ. 3,699 కోట్ల పెట్టుబడులు ఉన్నాయి. ఇందులో 95.56 శాతం మేర





ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేసి, మిగిలిన 4.44 శాతం మేర నగదు నిల్వలను కలిగి ఉంది. ఇక ఈక్విటీల్లోనూ బ్లూచిప్ కంపెనీలకే 67 శాతం కేటాయింపులు చేసింది. మిడ్‌క్యాప్ కంపెనీల్లో 23.42 శాతం, స్మాల్ క్యాప్ కంపెనీల్లో 9.31 శాతం చొప్పున పెట్టుబడులు కలిగి ఉంది. పోర్ట్‌ఫోలియోలో ప్రస్తుతం 54 స్టాక్స్ ఉన్నాయి. బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగ కంపెనీలకు పెద్దపీట వేసింది. 30 శాతం పెట్టుబడులను ఈ రంగాలకు చెందిన కంపెనీల్లో ఇన్వెస్ట్ చేసింది. ఆ తర్వాత టెక్నాలజీ కంపెనీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది. 8.63 శాతం ఈ రంగానికి చెందిన కంపెనీల్లో ఇన్వెస్ట్ చేసింది. క్యాపిటల్ గూడ్స్ కంపెనీలకు 8.41 శాతం, ఆటోమొబైల్ కంపెనీలకు 7.62 శాతం, ఇంధన రంగ కంపెనీలకు 7.50 శాతం, హెల్త్‌కేర్ కంపెనీలకు 5.58 శాతం, నిర్మాణ రంగ కంపెనీలకు 5.44 శాతం, సేవల రంగ కంపెనీలకు 4.93 శాతం చొప్పున కేటాయింపులు చేసింది.

### అంతర్ విశ్వవిద్యాలయ వాలీబాల్ క్రీడా

# పోటీలకు గురుకుల విద్యార్థిని మౌనిక

జగిత్యాల :యూనివర్సిటీ స్థాయి క్రీడల్లో భాగంగా శాతవాహన యూనివర్సిటీ వాలీబాల్ క్రీడాకారిణులు నేడు పద్మావతి విశ్వవిద్యాలయం తిరుపతిలో జరిగే సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయ మహిళల వాలీబాల్పోటీలకు బయలుదేరారు.నేటి నుండి నాలుగు రోజులు జరిగే ఈ క్రీడల్లో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలకు చెందిన డిగ్రీ మొదటి సంవత్సరంవిద్యార్థిని బూదే మౌనికపాల్గొనుందని కళాశాల ప్రిన్సిపాల్ డా. గోలి శ్రీలత, ఫిజికల్ డైరెక్టర్ డా. హరీరామ్ లావుడియా ఒక ప్రకటనలో తెలిపారు. మౌనికతో పాటు ఈ కళాశాల నుండి విద్యార్థినులు ఇప్పటికే వివిధ క్రీడల్లో అత్యుత్తమప్రతిభను కనబరుస్తున్నారని, వారిలో దాగి ఉన్న క్రీడానైపుణ్యాన్ని వెలికి తీయడంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కృషి ఎంతో ఉందని ప్రిన్సిపాల్ అన్నారు....ఈ మేరకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కర్నాటి జ్యోతి,బోధన, బోధనేతర, తోటి విద్యార్థినులు మౌనికను అభినందించారు.

# గూగుల్ పిక్సెల్ 7ఎ ఫోన్‌పై భారీ డిస్కౌంట్.. ధర ఫీచర్స్ ఇవే?

కొత్త ఫోను కొనుగోలు చేయాలి అనుకుంటున్నావా కి ఇది చాలా మంచి సమయం అని చెప్పవచ్చు. ఎందుకంటే ప్రస్తుతం ఫ్లిప్కార్ట్, అమెజాన్ వంటి ఆన్లైన్ స్టోర్లలో మాత్రమే కాకుండా ఆఫ్లైన్ స్టోర్లలో కూడా ఇయర్ ఎండ్, క్రిస్మస్ సేల్స్ నడుస్తున్నాయి. ఇందులో భాగంగానే స్మార్ట్ ఫోన్లు కార్లు బైక్లు ఎలక్ట్రిక్ స్కూటర్ల పై భారీగా తగ్గింపు ధరతో అతి తక్కువ ధరకే అందిస్తున్నాయి. ఇందులో భాగంగానే.. సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్ సొంత బ్రాండ్ పిక్సెల్ 7ఎ ఫోన్ పై భారీ డిస్కౌంట్ అందిస్తోంది. గూగుల్ పిక్సెల్ 7ఎ అనేది బడ్జెట్ ప్రీమియం సెగ్మెంట్ లోని కెమెరాల్లో బెస్ట్ ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ ఇదే.

ఈ స్మార్ట్‌ఫోన్ ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్‌లో తగ్గింపు ధరతో అందుబాటులో ఉంది. గతంలో కన్నా మెరుగైన డీల్ అందిస్తోంది. ఫ్లిప్‌కార్ట్‌లో వింటర్ ఫెస్ట్ సేల్ సందర్భంగా ఈ స్మార్ట్ ఫోన్ ప్రారంభ ధర రూ. 39,999 ఉండగా రూ. 33,999కి అందుబా టులో ఉంది. వాస్తవానికి, ప్రాథమిక తగ్గింపు మాత్రమే. అయితే, మీరు డీల్‌ను మరింత మెరుగైన డీల్‌తో పొందవచ్చు. తద్వారా మీరు కొన్ని కూపన్‌లు, బ్యాంక్ ఆఫర్‌లను కలిపి ఉంచవచ్చు. ఉదాహరణకు, రూ. 5వేలు బేస్ డిస్కౌంట్ ఉంది. ఈ స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేసే ఎవరికైనా వర్తిస్తుంది. మీరు హెచ్‌డీఎఫ్‌సీ డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ ద్వారా రూ. 2వేలు డిస్కౌంట్ పొందే విధంగా






బ్యాంక్ ఆఫర్‌లను పొందవచ్చు. మీరు ఈఎంఐ చెల్లింపులను ఎంచుకుంటే మరో రూ. 500 తగ్గింపు పొందవచ్చు. పిక్సెల్ 7ఎ స్మార్ట్‌ఫోన్ పర్ఫార్మెన్స్, జీరో బ్లోట్‌వేర్, ఆండ్రాయిడ్ ఎక్స్‌పీరియన్స్ కోరుకునే వారికి బెస్ట్ ఫోన్ అని చెప్పవచ్చు. బ్యాటరీ ఆప్టిమైజేషన్, సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పీరియన్స్ కూడా అందిస్తుంది. దీనికి ఐపీ67 వాటర్ రెసిస్టెంట్ రేటింగ్ కూడా ఉంది. గూగుల్ పిక్సెల్ 7ఎ ఫోన్ 6.1-అంగుళాల ఓఎల్ఈడీ డిస్‌ప్లేను కలిగి ఉంది. గూగుల్ యాజమాన్య టెన్సర్ జీ2 చిప్‌సెట్ ద్వారా ఆధారితంగా పనిచేస్తుంది. 2022లో పిక్సెల్ 7 సిరీస్‌కు కూడా పవర్ అందిస్తుంది.

# దొంగల బీభత్సం.. ఒకేరోజు మూడు ఇళ్లల్లో చోరీ

బెళుగుప్ప,:మండలంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న రెండు గ్రామాల్లో రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. స్థానికులు, పోలీసుల వివరాలు మేరకు.. మండలంలోని హనిమిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఓబులేశ్ మానిరేవులో డ్రామా ఉండటంతో కుటుంబ సభ్యులతో వెళ్లారు. ఇది గమనించిన దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బీరువా ధ్వంసం చేసి 17 గ్రాముల బంగారు, 2 తులాల వెండి ఎత్తుకెళ్లారు. ఆ పక్కనే ఉన్న ఎర్రిస్వామి ఇంట్లోకి చొరబడి ఆరు గ్రాముల బంగారు, 14 తులాలు వెండిని తస్కరించారు. అదే విధంగా కాలువపల్లిలో మధుసూదన్ ఇంట్లో ప్రవేశించారు. అక్కడ ఏమీ దొరక్కపోవడంతో పక్కనే ఉన్న రాఘవేంద్ర అనే వ్యక్తి ఇంటికి తాళాలు వేసుకుని కుటుంబ సభ్యులతో తిరుపతి తీర్థయాత్రకు వెళ్లారు. దొంగలు ఆ ఇంట్లోకి చొరబడి 8 తులాల 3 గ్రాముల బంగారం, 720 గ్రాముల వెండి



ఆభరణాలు దోచుకెళ్లారని తెలిపారు. దొంగతనం జరిగిన ఇళ్లను సీఐ ప్రవీన్‌కుమార్, ఏఎస్ఐ రామదాసు పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు ఉరవకొండ గ్రామీణ సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

# సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగం? వదిలి సంచలన పేసర్‌గా..!



రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో వెస్టిండీస్ అరంగేట్రం పేసర్ షమార్ జోసఫ్ పలు రికార్డులు కొల్లగొట్టాడు. టెస్ట్ కెరీర్‌లో మొదటి బంతికే వికెట్ (స్టీవ్ స్మిత్) తీసిన షమార్.. టైరెల్ జాన్సన్ (1939లో ఇంగ్లండ్‌పై) తర్వాత ఈ ఘనత సాధించిన రెండో విండీస్ బౌలర్‌గా రికార్డుల్లోకెక్కాడు. ఓవరాల్‌గా ఈ ఘనత సాధించిన 23వ బౌలర్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో స్టీవ్ స్మిత్, లబూషేన్, కెమరూన్ గ్రీన్ లాంటి హేమాహేమీ బ్యాటర్లు సహా ఐదు వికెట్ల ఘనత సాధించిన షమార్.. టెస్ట్ అరంగేట్రంలోనే ఈ ఘనత సాధించిన 11వ విండీస్ బౌలర్‌గా నిలిచాడు. ఇదే మ్యాచ్‌లో 11వ నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి జట్టుకు ఎంతో అవసరమైన 36 పరుగులు చేసిన షమార్.. విండీస్ తరఫున టెస్ట్‌ల్లో రెండో అత్యధిక స్కోర్ నమోదు చేసిన 11వ నంబర్ బ్యాటర్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్ ప్రదర్శనలతో షమార్ మరిన్ని ఘనతలను కూడా తన ఖాతాలో వేసుకున్నాడు.

ఆస్ట్రేలియా గడ్డపై టెస్ట్ అరంగేట్రంలోనే ఐదు వికెట్ల ఘనత సాధించిన తొలి విండీస్ బౌలర్‌గా.. ఆస్ట్రేలియాలో టెస్ట్ అరంగేట్రంలో ఐదు వికెట్ల ఘనత సాధించిన పదో పర్యాటక బౌలర్‌గా రికార్డుల్లోకెక్కాడు. కాగా, షమార్ ఐదు వికెట్ల ప్రదర్శనతో (5/94) విజృంభించడంతో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 283 పరుగులకు ఆలౌటైంది. ట్రవిస్ హెడ్ (119) సెంచరీ చేసి ఆస్ట్రేలియాకు గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. అంతకుముందు హాజిల్‌వుడ్ (4/44), కమిన్స్ (4/41) ధాటికి విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 188 పరుగులకు ఆలౌటైంది. విండీస్ ఇన్నింగ్స్‌లో కిర్క్ మెక్‌కెంజీ (50), షమార్ జోసఫ్ (36) మాత్రమే రాణించారు.

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు 95 పరుగులు వెనుకపడి సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన విండీస్‌ను హాజిల్‌వుడ్ (4/18) మరోసారి దారుణంగా దెబ్బకొట్టాడు. హాజిల్‌వుడ్ ధాటి?కి విండీస్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్లు కోల్పోయి 73 పరుగులు చేసి ఓటమి దిశగా సాగుతుంది. విండీస్.. ఆసీస్ తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు ఇంకా 22 పరుగుల దూరంలో ఉంది.

సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగం వదిలి..

ఆసీస్‌తో తొలి టెస్ట్‌లో సంచలన ప్రదర్శన నమోదు చేసిన షమార్ జోసఫ్.. తనకెంతో ఇష్టమైన క్రికెట్ కోసం? తన జీవనాధారమైన సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగాన్ని వదిలిపెట్టాడు. కరీబియన్ దీవుల్లోని ఓ చిన్న పట్టణం నుంచి వచ్చిన షమార్.. టెస్ట్ అరంగేట్రానికి ముందు కేవలం ఐదు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. 24 ఏళ్ల రైట్ ఆర్మ్ పేసర్ అయిన షమార్ అంతర్జాతీయ అరంగేట్రంలో తొలి మ్యాచ్‌లోనే ఆకట్టుకుని పలు రికార్డులు కొల్లగొట్టాడు.

# వావ్.. కళ్లు చెదిరే ఫీల్డింగ్‌తో మ్యాచ్‌ను

## మలుపు తిప్పేసిన కింగ్ కోహ్లీ..



బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆఫ్ఘనిస్థాన్ తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఉత్కంఠ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసింది.

టీమిండియా తరుపున రోహిత్ శర్మ (121) భారీ సెంచరీ సాధించాడు . మిడిలార్డర్‌లో రింకూ సింగ్ (69) ఆకట్టుకునే అర్ధశతకం సాధించి జట్టుకు ఆసరాగా నిలిచాడు. దీంతో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 212 పరుగుల భారీ స్కోరు చేసింది. 13 పరుగుల కఠినమైన లక్ష్యాన్ని ఛేదించిన ఆఫ్ఘనిస్థాన్ జట్టు అద్భుత బ్యాటింగ్‌ను ప్రదర్శించింది. ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్ (50), ఇబ్రహీం జద్రాన్ (50) హాఫ్ సెంచరీలకు తోడు మహ్మద్ నబీ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఫలితంగా చివరి 4 ఓవర్లలో 51 పరుగులు చేయాల్సి వచ్చింది. ఈ దశలో మరింత దూకుడుగా ఆడిన గుల్బుద్దీన్ నాయబ్ భారత అభిమానుల్లో గుబులు రేపాడు. అయితే బ్యాటింగ్‌లో గోల్డెన్ డక్ అయిన విరాట్ కోహ్లీ కళ్లు చెదిరే ఫీల్డింగ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. కీలకమైన 17వ ఓవర్‌లో విరాట్ కోహ్లి అద్భుత ఫీల్డింగ్‌ను ప్రదర్శించాడు. వాషింగ్టన్ సుందర్ వేసిన 17వ ఓవర్ 4వ బంతికి కరీం జనత్ లాంగ్ ఆన్ దిశగా భారీ షాట్ కొట్టాడు. బంతి బౌండరీ లైన్ దాటబోతుండగా.. విరాట్ కోహ్లీ సూపర్‌మ్యాన్‌లా దూకి బంతిని ఆపగలిగాడు. విరాట్ కోహ్లి సిక్స్‌ను ఆపడం ద్వారా 5 పరుగులు ఆదా చేశాడు. కింగ్ కోహ్లీ అద్భుత ఫీల్డింగ్ టీమ్ ఇండియాకు వరంగా మారింది. ఎందుకంటే చివరకు ఆఫ్గానిస్థాన్ 6 వికెట్లు కోల్పోయి 212 పరుగులు మాత్రమే చేసింది. దీంతో మ్యాచ్ టైగా ముగిసి సూపర్ ఓవర్ల దాకా వెళ్లింది.

విరాట్ కోహ్లి అద్భుత ఫీల్డింగ్‌తో 5 పరుగులను కాపాడుకోకపోతే ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఈ మ్యాచ్‌లో గెలిచి ఉండేది. కానీ విరాట్ కోహ్లి మాత్రం సూపర్బ్ ఫీల్డింగ్ చేసి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. మ్యాచ్ టైగా ముగియడంతో సూపర్ ఓవర్‌కు వెళ్లింది. సూపర్ ఓవర్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ జట్టు 16 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించిన టీమిండియా కూడా 16 పరుగులు చేసి సూపర్ ఓవర్‌ను టై చేసింది. రెండో సూపర్ ఓవర్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు 5 బంతుల్లో 2 వికెట్లు కోల్పోయి 11 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించిన ఆఫ్ఘనిస్థాన్ జట్టు 1 పరుగు చేసే సమయానికి 2 వికెట్లు కోల్పోయి 10 పరుగుల తేడాతో ఓడిపోయింది. మొత్తానికి కోహ్లీ సూపర్బ్ ఫీల్డింగ్‌కు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

# తొలి సీజన్‌కు సిద్ధమవుతున్న ఫుట్‌బాల్ మాంత్రికుడు



ఫుట్‌బాల్ మాంత్రికుడు లియోనల్ మెస్సీ కొత్త ఏడాది తొలి సీజన్‌కు సిద్ధమవుతున్నాడు. సౌదీ అరేబియా వేదికగా జరిగే రియాద్ సీజన్ కప్ 2024లో ఈ స్టార్ ఆటగాడు బరిలోకి దిగనున్నాడు.

ఈ విషయాన్ని తాజాగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఫ్యాన్స్‌తో పంచుకున్నాడు. తన పోస్ట్‌కు 'రెడీ, సెట్, రియాద్' అంటూ మెస్సీ క్యాప్షన్ పెట్టాడు. ఆ పోస్ట్‌లో మెస్సీ ఫుట్‌బాల్‌తో కసరత్తులు చేస్తూ కనిపించాడు. ప్రస్తుతం ఆ పోస్ట్ ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. రియాద్ సీజన్ కప్‌లో మెస్సీ.. తన చిరకాల ప్రత్యర్థి క్రిస్టియానో రొనాల్డో ను ఢీకొట్టనున్నాడు. జనవరి 19వ తేదీన రియాద్ సీజన్ కప్ 2024 షురూ కానుంది. ఈ టోర్నీలో మొత్తంగా మూడు జట్లు పాల్గొననున్నాయి. జనవరి 29న జరిగే మ్యాచ్‌లో రొనాల్డో నేతృత్వంలోని అల్ నస్రీ క్లబ్ జట్టుతో మెస్సీ సారథ్యంలోని ఇంటర్ మియామి తలపడనుంది. నిరుడు ఫిఫా వరల్డ్ కప్ అనంతరం ఈ ఇద్దరు దిగ్గజాలు సౌదీ ప్రో లీగ్‌లో తలపడ్డారు. అప్పుడు మెస్సీ పై చేయి సాధించాడు. అయితే.. ప్రపంచ ఫుట్‌బాల్‌ను శాసిస్తున్న వీళ్లలో ఈసారి ఎవరు పైచేయి సాధిస్తారు? అనేది ఆసక్తికరంగా మారింది. నిరుడు సంచలన ప్రదర్శన చేసిన మెస్సీ పలు అవార్డులు కొల్లగొట్టాడు.

'బెస్ట్ ఫిఫా మెన్స్ ఫుట్‌బాలర్' అవార్డుతో పాటు రికార్డు స్థాయిలో ఎనిమిదోసారి 'బాలెన్ డిఓర్' అవార్డును గెలుచుకున్నాడు. మరోవైపు రొనాల్డో 2023లో 54 గోల్స్‌తో 'గోల్ స్కోరర్ ఆఫ్ ది ఇయర్' అవార్డుకు ఎంపికయ్యాడు. ఖతార్‌లో జరిగిన వరల్డ్ కప్ అనంతరం మెస్సీ.. మియామి క్లబ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాడు. మాంచెస్టర్ యునైటెడ్‌తో కాంట్రాక్టు రద్దు కావడంతో రొనాల్డోను అల్ నస్రీ క్లబ్ రికార్డు ధరకు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.

## విధ్వంసం సృష్టించిన జోస్ బట్లర్..

# కొనసాగుతున్న రాయల్స్ జైత్రయాత్ర

సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో పార్ల్ రాయల్స్ జైత్రయాత్ర కొనసాగుతుంది. జోబర్గ్ సూపర్ కింగ్స్‌తో నిన్న (జనవరి 17) జరిగిన మ్యాచ్‌లో రాయల్స్ ఆటగాడు జోస్ బట్లర్ విశ్వరూపం ప్రదర్శించాడు. కేవలం 37 బంతుల్లోనే 8 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో అజేయమైన 70 పరుగులు చేసి తన జట్టును గెలిపించాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సూపర్ కింగ్స్.. లుంగి ఎంగిడి (3/17), ఓబెద్ మెక్‌కాయ్ (2/31) ధాటికి 19.5 ఓవర్లలో 134 పరుగులకే కుప్పకూలింది. డు ప్లూయ్ (71) మెరుపు ఇన్నింగ్స్ ఆడకపోయుంటే సూపర్ కింగ్స్ ఈ మాత్రం స్కోరైనా చేసుండేది కాదు. రీజా హెండ్రిక్స్ (8), డుప్లెసిస్ (10), మొయిన్ అలీ (18), డొనొవన్ ఫెరియెరా (5),



రొమారియో షెపర్డ్ (0) నిరాశపరిచారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన రాయల్స్.. బట్లర్‌తో పాటు విహాన్ లుబ్బే (39) రాణించడంతో 14.1 ఓవర్లలో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది. జేసన్ రాయ్ (5), డేవిడ్ మిల్లర్ (2) తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. సూపర్ కింగ్స్ బౌలర్లలో లిజాడ్ విలియమ్స్, మొయిన్ అలీ, ఇమ్రాన్ తాహిర్ తలో వికెట్ పడగొట్టారు. సూపర్ కింగ్స్‌పై విజయంతో రాయ ల్స్ ఈ సీజన్‌లో వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసి, పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతుంది.

# మూడో రౌండ్‌కు అల్కరాజ్.. జొకో రికార్డు బ్రేక్



స్పెయిన్ యువ సంచలనం కార్లోస్ అల్కరాజ్ ఆస్ట్రేలియా ఓపెన్‌లో మూడో రౌండ్‌కు చేరుకున్నాడు. బుధవారం మెల్‌బోర్న్ లోని రాడ్ లీవర్ ఎరీనా వేదికగా ముగిసిన పురుషుల రెండో రౌండ్ పోరులో అల్కరాజ్.. 6-4, 6-7 (3-7), 6-3, 7-6 (7-3) తేడాతో లొరెంజో సొనెగొ (ఇటలీ)ను ఓడించాడు. తద్వారా అతడు మూడో రౌండ్‌కు అర్హత సాధించాడు. ఈ విజయం ద్వారా అల్కరాజ్ మరో అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. గ్రాండ్ స్లామ్ టోర్నీలలో అల్కరాజ్‌కు ఇది 15వ విజయం. ఓపెన్ ఎరాలో భాగంగా పురుషుల టెన్నిస్‌లో 21 ఏండ్లకే గ్రాండ్‌స్లామ్ టోర్నీలలో వరుసగా 15 మ్యాచ్‌లు గెలిచిన ఆటగాళ్లలో (21 ఏండ్ల లోపు) ఆండీ రూబెక్, నొవాక్ జొకోవిచ్, లిటన్ హెవిట్‌లను అధిగమించాడు. ప్రస్తుతం అల్కరాజ్ వయసు 20 ఏండ్లు మాత్రమే. తొలి రౌండ్‌లో కష్టపడి నెగ్గిన అల్కరాజ్‌కు రెండో రౌండ్‌లోనూ పోరాడాల్సి వచ్చింది. తొలి సెట్‌లో గెలిచిన ఈజీగానే నెగ్గిన అతడు.. తర్వాత సెట్‌లో ఓడాడు. కానీ తర్వాత పుంజుకుని సొనెగొను మట్టికరిపించాడు.

నేడు జరిగిన రెండో రౌండ్ సింగిల్స్ మ్యాచ్‌లలో భారత ఆటగాడు సుమిత్ నాగల్.. 6-2, 3-6, 5-7, 4-6 తేడాతో షాంగ్ (చైనా) చేతిలో ఓడాడు. టాప్ సీడ్ కాస్పర్ రూడ్.. 6-3, 6-7 (5-7), 6-3, 3-6, 7-6 (10-7) మూడో రౌండ్‌కు అర్హత సాధించాడు.

# అది అశ్విన్ లెవల్ థింకింగ్ అన్న ద్రావిడ్



అఫ్గానిస్తాన్‌తో బుధవారం రాత్రి అత్యంత ఉత్కంఠ మధ్య ముగిసిన మూడో టీ20లో భారత్.. డబుల్ సూపర్ ఓవర్‌లో విజేతగా నిలిచింది. అయితే ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ అటు మెయిన్ మ్యాచ్‌తో పాటు రెండు సూపర్ ఓవర్స్‌లలోనూ అద్భుతంగా ఆడాడు.

తొలి సూపర్ ఓవర్ ఆఖరి బంతికి క్రీజు నుంచి వెనుదిరిగిన (రిటైర్డ్ అవుట్) రోహిత్.. రింకూ సింగ్‌ను పిలిచాడు. మ్యాచ్ ముగిశాక ఈ నిర్ణయంపై టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడ్ ప్రశంసలు కురిపించాడు. భారత సీనియర్ స్పిన్ ఆల్ రౌండర్ అశ్విన్ లెవల్‌లో రోహిత్ ఆలోచించాడని అన్నాడు.

మ్యాచ్ అనంతరం ద్రావిడ్ మాట్లాడుతూ.. 'అది ఆష్ (అశ్విన్) లెవల్ థింకింగ్. తనను తాను ఔట్ ప్రకటించుకుని పెవిలియన్ చేరాడు. రోహిత్ నాన్ స్ట్రయికర్ ఎండ్ నుంచి నడుచుకుంటూ పెవిలియన్‌కు వస్తుంటే అసలు అతడు రిటైర్డ్ హర్ట్‌గా అవుట్ అయ్యాడా..? లేక రిటైర్డ్ అవుటా..? అన్నది ఎవరికీ క్లారిటీ లేదు' అని అన్నాడు.

రవిచంద్రన్ అశ్విన్ ఐపీఎల్ - 2023లో కూడా రోహిత్ మాదిరిగానే రిటైర్డ్ అవుట్ అయిన విషయం తెలిసిందే. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన ఆ మ్యాచ్‌లో అశ్విన్.. 19వ ఓవర్ ప్రారంభానికి ముందు అశ్విన్ రిటైర్డ్ అవుట్ అయి అందరినీ ఆశ్చర్యపరిచాడు. తద్వారా ఐపీఎల్‌లో అలా అవుట్ అయిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. వాస్తవానికి ఐసీసీ నిబంధనల ప్రకారం.. సూపర్ ఓవర్‌లో ఔట్ అయిన ఒక బ్యాటర్.. మళ్లీ సూపర్ ఓవర్ ఆడేందుకు అనుమతి లేదు. కానీ ప్రత్యర్థి జట్టు సారథి గానీ కోచ్‌కు గానీ ఎలాంటి అభ్యంతరం చెప్పకుంటే సదరు ఆటగాళ్లు రెండో సూపర్ ఓవర్‌లోనూ బ్యాటింగ్, బౌలింగ్‌కు రావొచ్చు.

# రెండో రౌండ్‌లోనే నాగల్ ఇంటికి..

## బోపన్న జోడీ ముందంజ




ప్రతిష్ఠాత్మక ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో భారత యువ కెరటం సుమిత్ నాగల్ పోరాటం ముగిసింది. తొలి రౌండ్‌లో సీడెడ్ ఆటగాడికి షాకిచ్చిన నాగల్ రెండో రౌండ్‌లోనే వెనుదిరిగాడు.

గురువారం జరిగిన మ్యాచ్‌లో చైనాకు చెందిన జున్‌చెన్ షాంగ్ ధాటికి చేతులెత్తేశాడు. తొలి సెట్ గెలుపొందిన నాగల్ ఆ తర్వాత ప్రభావం చూపలేకపోయాడు. చివరి మూడు సెట్లలో జోరు చూపించిన షాంగ్ 2-6, 6-3, 7-5, 6-4తో గెలుపొందాడు. దాంతో, నాగల్ నిరాశగా ఇంటిదారి పట్టాడు. మరోవైపు రోహన్ బోపన్న, మాథ్యూ ఎబ్డెన్ జోడీ రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. జేమ్స్ డక్‌వర్త్, మార్క్ పొల్మనస్ ద్వయంపై అద్భుత విజయం సాధించింది.

వైల్డ్ కార్డ్ ద్వారా ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఎంట్రీ ఇచ్చిన నాగల్ తొలి రౌండ్‌లో కజకిస్థాన్ ఆటగాడు అలెగ్జాండర్ బబ్లిక్‌పై గెలుపొందాడు. 31వ ర్యాంకర్ నాగల్ 6-4, 6-2, 7-6తో బబ్లిక్‌ను చిత్తు చేశాడు. దాంతో, మూడేండ్ల తర్వాత ఒక గ్రాండ్‌స్లామ్ టోర్నీలో రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు. అంతేకాదు గ్రాండ్‌స్లామ్ చరిత్రలో సీడెడ్ ప్లేయర్‌ను ఓడించిన రెండో భారతీయుడిగా నాగల్ రికార్డు నెలకొల్పాడు. 1988లో రమేశ్ కృష్ణన్ తొలిసారి ఈ ఫీట్ సాధించాడు. అయితే.. మూడో రౌండ్‌కు చేరితే ప్రకాశ్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారత ఆటగాడిగా నాగల్ మరో రికార్డు సృష్టించేవాడు.

# నాదల్ అకాడమీలో టెన్నిస్ దిగ్గజం



టెన్నిస్ దిగ్గజాలు రోజర్ ఫెదరర్, రఫెల్ నాదల్ మళ్లీ కలిశారు. రేండేండ్ల క్రితం ఆటకు వీడ్కోలు పలికిన ఫెదరర్ స్పెయిన్‌లోని నాదల్ అకాడమీకి వెళ్లాడు.

తన స్నేహితుడి రాకతో సంతోషంలో మునిగిపోయిన నాదల్ అకాడమీ అంతా చూపించాడు. అనంతరం ఇద్దరూ కలిసి ఫొటో దిగారు. ఆ ఫొటోను నాదల్ షేర్ చేశాడు. 'నా స్నేహితుడా.. నువ్వు ఇక్కడ ఉన్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఇక్కడికి వచ్చినందుకు ధన్యవాదాలు' అంటూ రాసుకొచ్చాడు.

ప్రపంచ టెన్నిస్‌లో నాదల్, ఫెదరర్ ఇద్దరూ ఇద్దరే. వీళ్లిద్దరూ తొలిసారి 20024లో మియామి మాస్టర్స్‌లో తలపడ్డారు. అప్పుడు నాదల్ వయసు 17 ఏండ్లు. అప్పటికే ఫెదరర్ వరల్డ్ నంబర్ 1. కానీ, నాదల్ ధాటికి ఫెదరర్ చేతులెత్తేశాడు. దాంతో, అప్పటి నుంచి వీళ్ల మ్యాచ్ ఉందంటే చాలు అభిమానులతో గ్యాలరీలు నిండిపోయేవి. ఫెదరర్ గ్రాస్ కోర్టుపై తిరుగులేని ఆధిపత్యం చెలాయిస్తే.. నాదల్ మట్టి కోర్టులో కింగ్‌గా వెలుగొందాడు. కొన్ని ఏండ్లపాటు టెన్నిస్ కోర్టు ఏలిన ఈ ఇద్దరూ రికార్డు స్థాయిలో గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు కొల్లగొట్టారు. మైదానంలో బద్ధ శత్రువుల లెక్క పోరాడిన ఈ ఇద్దరూ కోర్టు బయట మంచి స్నేహితులుగా మెలిగారు. అందుకే నాదల్, ఫెదరర్ టెన్నిస్‌లో లెజెండరీ ఆటగాళ్లుగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం నొవాక్ జకోవిచ్ 24 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లతో అగ్రస్థానంలో ఉండగా.. నాదల్ 22 గ్రాండ్ స్లామ్స్‌తో రెండో స్థానంలో, ఫెదరర్ 21 గ్రాండ్‌స్లామ్స్ మూడో స్థానంలో నిలిచారు. నిరుడు తొడ కండరాల గాయం కారణంగా ఏడాది పాటు ఆటకు దూరమైన నాదల్ బ్రిస్బేన్ ఇంటర్నేషనల్ టోర్నీతో పునరామనం చేశాడు. దాంతో, ఆస్ట్రేలియన్ ఓపెన్లో అతడు బరిలో దిగడం ఖాయమని అనుకున్నారంతా. కానీ, అనుకోకుండా రఫా మళ్లీ గాయపడ్డాడు. దాంతో, అనూహ్యంగా ఆస్ట్రేలియన్ ఓపెన్ నుంచి వైదొలిగాడు. ప్రస్తుతం స్వదేశంలో కోలుకుంటున్న నాదల్ వచ్చే నెలలో జరిగే ఏటీపీ టోర్నీలో ఆడే చాన్స్ ఉంది.

# డిన్నర్ టైమ్‌లో గుండెపోటు.. దవాఖానలో

## బాస్కెట్‌బాల్ కోచ్ కన్నుమూత




అమెరికాకు చెందిన నేషనల్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ లో విషాదం నెలకొంది. గోల్డెన్ స్టేట్ వారియర్స్ జట్టు అసిస్టెంట్ కోచ్ డెజాన్ మిలోజెవిక్ బుధవారం కన్నుమూశాడు. బుధవారం జట్టుతో కలిసి డిన్నర్ చేస్తున్న సమయంలో 46 ఏండ్ల డెజాన్‌కు గుండెపోటు వచ్చింది. దాంతో, అతడు ఒక్కసారిగా కింద పడిపోయాడు.

వెంటనే స్పందించిన ఆటగాళ్లు డెజాన్‌ను సాల్ట్ లేక్ సిటీలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఎంతో ప్రయత్నించినప్పటికీ అతడి ప్రాణాలు కాపాడలేకపోయారు. డెజాన్ మరణవార్త తెలియగానే నేబీఏ, గోల్డెన్ స్టేట్‌లో విషాదం నిండింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**